కర్నూలు | నంద్యాల
వార్త
11 నవంబర్ , 2024 సోమవారం పేజీలు 4


## కార్తిక శోభతో.. శ్రీశైలక్షేత్రం..!



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్10, ప్రభాతవార్త**
కార్తిక శోభతో శ్రీశైలక్షేత్రం భక్త జన సందోహంతో కిక్కిరిసిపోయింది. పుర వీదులన్ని జనసంద్రంతో నిండుకుంది. కార్తికమాసంలో రెండవ ఆదివారం భక్తులు వేకువజాము నుండే ఆలయాన్ని సందర్శించారు. ఆ దేవదేవుని కన్నులారా వీక్షించేందుకు భక్తులు పరవశించారు. అదిగో శ్రీశైలం-అల్లాదిగో శ్రీశైలం అంటూ తెలుగు రాష్ట్రల నుండి తండోపతండాలుగా మల్లయ్య దర్శనం కోరకు పరుగుపరుగున తరలివచ్చారు.



2లో

### ఆ స్టేషన్‌లోకి విలేకరులకు..

## సెల్ ఫోన్ తో.. నో ఎంట్రీ..!

**- మద్యం దుకాణం, కల్లు డిపో అయితే ఒకే..**



**మీరు విలేకరులా.. అయితే లోపల అధికారులను కలవాలంటే మీ సెల్ ఫోన్ మాకు అప్పగించాలి లేకుంటే.. నో ఎంట్రీ అంటు సిబ్బంది తేల్చి చెప్పడంతో.. ఇంతకి ఆ స్టేషన్‌లో ఏమి జరుగుతుందో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అదే మద్యం దుకాణాల యజమానులు, కాని కల్లు దుకాణాల యజమానులైతే ఓకే వెళ్ళవచ్చు ఇది ఎక్కడో కాదు నందికొట్కూరు లోని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్‌లో అమలు అవుతున్న నిబంధనలు.**

**నందికొట్కూరు, నవంబర్ 10, ప్రభాతవార్త:**
ఇటీవలే నూతనంగా మద్యం దుకాణాలు ప్రారంభమయ్యాయి. వాటిపై వివరాలు తెలుసుకునేందుకు వెళ్లిన విలేకరులకు సిబ్బంది మాపై అధికారులను కలవాలంటే మీ సెల్ ఫోన్ ఇవ్వండి లేకుంటే లోపలకి అనుమతి లేదని ఇది మా అధికారుల ఆదేశాలని వారు తెలిపారు. జిల్లా స్థాయి ఉన్నతాధికారుల కార్యాలయాలలో సైతం లేని నిభంధనలు ఇక్కడ అమలు కావడం ఏమిటనీ ప్రశ్నించగా ఇక్కడ అంతే సెల్ ఫోన్ ఇచ్చి వెళ్ళండి అని ఫోన్ ఇచ్చిన తరువాతనే లోపలికి అనుమతి ఇవ్వడం ఆశ్చర్యకరం. పట్టణంలో నిభంధనలకు విరుద్దంగా మద్యం దుకాణాల్లో పర్మిట్ రూములను తలపించేలా సిట్టింగులు ఏర్పాటు చేసి మందుబాబులకు సౌకర్యాలు కల్పించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. అటు వైపు కన్నెత్తి చూడని అధికారులు తమను కలువడానికి వచ్చిన వారిపై స్టేషన్‌లో నిభంధనలు పెట్టడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## శంకర్‌దాదా ఎంబిబిఎస్‌లు..దొరక్కపోతే..డాక్టర్లే..!

**"వైద్యో నారాయణ హరీ!.. అంటారు. జబ్బు చేస్తే నయం చేస్తారంటూ దేవుడిలా భావించి వైద్యుల దగ్గరకు వెళ్తుంటారు..ఇలాంటిది అరకొరచదువులతో శంకర్‌దాదా ఎంబిబిఎస్ మాదిరి క్లినిక్‌లు తెరిచి ప్రజల నమ్మకాన్ని సొమ్ము చేసుకుంటున్నారు కొందరు నకలీ డాక్టర్లు.. రోగులకుఫస్ట్ ఎయిడ్ చేసేందుకే పరిమితం కావాల్సిన ఆర్ఎంపీ, పీఎంపీలు తమ పరిధి దాటి వైద్యం చేస్తున్నారు.. అర్హత లేకపోయినా క్లినిక్‌లుబెడ్స్ ఏర్పాటు చేసి ట్రీట్‌మెంట్ ఇస్తూ తమ ఇష్టం వచ్చినట్లుగా మందులు ఇస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.. కొందరైతేమెడికల్ షాప్‌లు నిర్వహించడమే కాకుండా గుట్టుచప్పుడు కాకుండా అబార్షన్లు చేస్తూ అందినకాడికి దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి..**

- ఇష్టారాజ్యంగా ఆర్ఎంపీలు.. హద్దు దాటి వైద్యం.
- గ్రామాల్లో నకిలీ ఆర్ఎంపీలు.. పీఎంపీలదే హవా.
- నకిలీ డాక్టర్లు..అనుమతులు లేని క్లినిక్‌లు..
- అర్హత లేకున్నా చికిత్స..రోగుల ప్రాణాలతో చెలగాటం..
- విచ్చల విడిగా స్టెరాయిడ్స్ వాడకం..
- రోగుల నుండి అడ్డగోలుగా దోపిడి..
- వైద్యాధికారుల దాడులు శూన్యం..



**కోసిగి, నవంబరు 10, ప్రభాతవార్త:**
వైద్యం పేరుతో జనాలను దోచేస్తున్న నకిలీ డాక్టర్ల లీలలు కోసిగితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో నేటికి కొనసాగుతున్నాయి.. కొంతమందికి వైద్య అర్హతలు లేకపోగా ఏళ్ల తరబడి వైద్యం అందిస్తున్నారు.. ఇంత జరుగు తున్నా జిల్లా వైద్యాధికారులు వారి వైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు ఉన్నాయి".. గ్రామాల్లో శంకర్‌దాదాలు హద్దులు దాటి వైద్యం అందిస్తూ తూతూ మంత్రంగా చికిత్సలు కొనసాగిస్తున్నారు.. ఉన్నతాధికారులకు దొరక్కపోతేవీరే డాక్టర్లుగా అవతారమెత్తుతున్నారు.. ఇష్టానుసారంగా అనుమతులు లేకుండానే క్లినిక్‌లను ఏర్పాటు చేసుకుంటున్నారు.. ఈ క్లినిక్‌లకుఆర్ఎంపీలు, పిఎంపీలే యజమానులు కావడం విశేషం.. వైద్య అధికారులు తనిఖీలు నిర్వహించి పలుచోట్ల క్లినిక్‌లను సీజ్ చేస్తున్నప్పటికీకొంతకాలం పోయాక అదే ప్రాంతంలో క్లినిక్‌లు ఓపెన్ చేస్తున్నారు.. అక్రమ ధనార్జనకు అలవాటు పడిన వారు అధికారులకు, స్థానికపలుకుబడి ఉన్న వారికి మామూళ్లు ఇచ్చి దందా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఇందంతా సరే కానీ ప్రజల ప్రాణాలసంగతి ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారుతోంది.. తెలిసీతెలియని వైద్యం అందించి ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్నారు.. నిబంధనల ప్రకారం ఆర్ఎంపీల, పీఎంపీలు ఫస్ట్ ఎయిడ్ చేసేందుకే పరిమితం కావాలి..తమ సెంటర్‌కు ప్రథమ చికిత్స కేంద్రం అని బోర్డు మాత్రమేపెట్టుకోవాలి.. కానీ చాలా మంది ఆసుపత్రిని తలపించేలా క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నారు.. అందులో నాలుగైదు బెడ్స్ ఏర్పాటు చేసి తామేడాక్టర్‌గా చలామణి అవుతూ రోగులకు ట్రీట్‌మెంట్ చేస్తున్నారు.. గ్రామాల్లో డాక్టర్లు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఎక్కువగాఆర్ఎంపీలు, పీఎంపీల పైనే ఆధారపడుతున్నారు.. ఇదే అదునుగా భావించిన వీరు పసిపిల్లల నుంచి పండు ముసలి వరకు హేవీ డోస్‌ఇంజక్షన్లు, స్టెరాయిడ్స్ ఇస్తున్నారు.. వీటి వల్ల ఉన్న రోగం తగ్గకపోగా కొత్తగా ఫిట్స్ రావడం, బీపీ పెరగడం, తగ్గడం, తల తిరగడం వాంతులు, ఒంటి నొప్పుల వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి.. ఈ సమయంలో సరైన ట్రీట్‌మెంట్ అందక ప్రాణాలే గాలిలో కలిసి

● వివరాలు 2లో

### సెల్‌ఫోన్ వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందిస్తుంది

**- టీజీ వెంకటేష్**



**కర్నూలు విద్య, నవంబర్ 10, ప్రభాతవార్త:**
ఆధునిక యుగంలో సెల్‌ఫోన్ విజ్ఞానంతో పాటు వినోదం అందిస్తుందని అయితే అదే సమయంలో కొంత మంది యువత పెడదారి పట్టడానికి అవకాశం కల్పిస్తుందని టీజీ వెంకటేష్ తెలిపారు. ఆదివారం స్థానిక టీజీవి కళాక్షేత్రంలో పత్తి ఓబులయ్య రచించిన సెల్లు పురాణం పుస్తకం అవిష్కరణ జరిగింది. ఈపుస్తకాన్ని వమిడి వెంకటేశ్వర్లుకు అంకితం ఇవ్వడం జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పారిశ్రామికవేత్త బివి రెడ్డి మాట్లాడుతూ రచన అన్నిరంగాల్లో ఉండటం ఆధునిక యుగంలో అవసరం అన్నారు. మనిషి జీవితంలో అత్యవసర వస్తువుగా మారింది అన్నారు. రవీంద్ర విద్యాసంస్థల డైరెక్టరు జి పుల్లయ్య మాట్లాడుతూ నేటి కాలంలో విద్యా రంగంలో అనేక మార్పులు, ఎన్నో చేర్పులు సెల్‌ఫోన్ తెచ్చిందన్నారు. యువత చేతిలో సెల్ ఒక అలంకారంగా మారిందన్నారు. రచయిత పత్తి ఓబులయ్య మాట్లాడుతూ సమస్యల పైన స్పందిస్తు గతంలో కల్లోలం జీవన గీతం వంటి పుస్తకాలు సమాజానికి అందించి ప్రస్తుతం సెల్‌ఫోన్ కొంతమంది యువతను విద్యార్థులను పెడదారి పట్టిస్తుందన్నారు. కార్యక్రమంలో సామ్యూల్, మహ్మద్ మియా, బాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి సెల్లు పురాణంలోని పద్యాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో కరిముల్లా బృందం సెల్‌ఫోన్‌లోని వివిధ యాప్‌లను వాటి వివరాలను శ్రోతలకు వివరించారు. శివయ్య లక్ష్మీకాంతారావు, ఆంజనేయులు, డా. జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

### బోరుగడ్డ అనిల్‌కు మళ్లీ..

## రాజమర్యాదలేనా..!

- కర్నూలు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో విచారణపై విమర్శలు
- రెండురోజుల విచారణలో తేలిందేమి లేనట్టే



**రిమాండ్ వున్న ఖైదీని విచారణ నిమిత్తం తీసుకొచ్చి సెల్‌లో పడేసి విచారించడానికి గోప్యత ఎందుకు.. సాధారణ నిబంధనలకు విరుద్దంగా మరేదో మర్యాదలతో విచారించినందుకే... అటు మీడియాకు, ఇటు స్థానికులకు తెలియకుండా తలుపులేసుకున్నారు. చివరకు కాపౌండ్ గేట్లు కూడ వేసుకున్నారు. కేవలం ఒక వ్యక్తి విచారణ కోసం పోలీస్‌స్టేషన్‌కు తలుపులు వేసుకునే పరిస్థితి ఎందుకు... ఏవరిని లోపలికి రానీయకుండా ప్రత్యేక సెంట్రీలను ఏర్పాటుచేయడంలో మర్మం ఏమిటి...**

**కర్నూలు నవంబర్ 10, ప్రభాతవార్త:**
రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్ సోషల్ మీడియా కంటెంట్‌పై చర్యలు అందులో బోరుగడ్డ అనిల్‌ను ప్రధానంగా పేర్కొనవచ్చు. వైఎస్సార్సీపీ సోషల్ మీడియా ప్రతినిధిగా ఉన్న అనిల్ గతంలో తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో పాటు యువనేత లోకేష్ తదితరులపై సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేశారు. అందులో భాగంగా కర్నూలు నగరంలో సైతం అనిల్‌పై మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు అయింది. ఈవిషయం పై శుక్రవారం అతనిని పీటి వారెంట్‌పై విచారణ నిమిత్తం కర్నూలుకు తీసుకువచ్చారు. అప్పటికే అతని విచారణ క్రమంలో కొందరు పోలీసులపై బదిలీ వేటు పడింది. సదరు అనిల్‌ను విచారించే సమయం లో కూడ కూర్చిలో కూర్చో బెట్టారని ఆరోపణలు వచ్చిన నేపధ్యంలో ఒక సిఐని బదిలీ చేశారు. దీంతో కర్నూలు పోలీసులు అప్రమత్తం అయ్యారని అనుకోవచ్చు. అయితే ఇందులో అ ప్రమత్తం కావాల్సిన అవసరమేంటి అనే ప్రశ్న ప్రధానంగా వినిపిస్తుంది. పోలీసులు సాధారణంగా చాల కేసుల్లో ఎంతో మంది ముద్దాయిలను పీటి వారెంట్‌పై ఇతర ప్రాంతాల నుండి తీసుకువస్తారు. పోలీస్‌స్టేషన్‌లో సెల్‌లో ఉంచుతారు. విచారిస్తారు. అయిపోయాక కోర్టులో హాజరుపరుస్తారు తీసుకెళ్లి జైల్లో

● వివరాలు 2లో

## కదులుతున్న వైసిపి మూలాలు..!

**: మొన్న వార్డు - నేడు 25 వార్డుకూడానా..?**
**: టిడిపి అధికారంలోకి వచ్చిప్పటినుండి విపక్షంగా..?**

**నంద్యాల నవంబరు 10, ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల వైసిపిలో మూలాలు మెల్ల మెల్లగా వదలుతున్నట్లుకనిపిస్తుందో .గత వైసిపి హయాంలో నంద్యాల మున్సు పాల్టిలో వైసిపి పార్టికి బారీ విజయం చేకూరింది. తెలుగు దేశ పార్టి కేవలము 4 స్థానాలతోసరి పెట్టుకోవాల్సిన పరిస్థితిదాపురించింది నాడు. అది కూడా ఒక వార్డు కేవలము ఆ వార్డు లో పోటీ చేసే వ్యకిత బలవంతం మీద పోటీ చేసి విజయం సాధించారు. దీనితో నాల్గు స్థానలు లబించాయి. నాడు అయితే ఒక స్వతంత్ర అభ్యర్థి సాదారన ఎన్నికల సమయంలో తెలుగు దేశం పార్టిలో చేరడముతో 5 స్థానాలు ఉన్నాయి. అయితే ఎన్నికల ముగిసిన పదప శాసన సభ్యులగా మైనార్టి వర్గానికి చెందిన మాజీ మంత్రి ఫరూక్ విజయంతో నంద్యాలలో రాజకీయాల్లో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా మున్సు పాల్టిలో 4 వార్డు కౌల్సిలరు దేశం తీర్థము పుచ్చుకున్నారు. దీనితో నంద్యాల మున్సు పాల్టిలో దేశం సంఖ్య 6కు చేరుకుంది. దీనికి తోడు రాష్ర ంటలో అదికార పార్టి కావడముతో మున్సు పాల్టిలో వైసిపి పార్టి మెలల మెల్లగాతన సంఖ్యాబలాని చేతులారా



పొగొట్టుకుంటుంది. దీనికి తోడు రాష్ట్రంలో అదికార పార్టి కావడము సంఖ్యబలం తక్కువగా ఉన్న కూడా తెలుగు దేశం కౌల్సిలర్లదే సభలో పై చెయ్యి అవుతుంది. ఇలాంటి తరుణంలో 4 వార్డు కౌల్సిలరు జిప్రిద్ దేశం తీర్థము పుచ్చుకున్నారు. అయితే అదివారము నంద్యాలలో అసక్తి కర సన్నివేశము చోటు చేసుకుంది. 25 వార్డు కౌల్సిలరు కృష్ణమోహన్ మంత్రి కుమారుడు పిరోజ్‌తో దిగన పోటోలు హల్‌చెల్ చేస్తున్నాయి. దీనితో నంద్యాలో ఎక్కడ చూసిన ఈపోటో చర్చ జరుగుతునే ఉంది. వైసిపిలో మరో వికెట్ పడుతోందని చర్చ సాగుతుంది. దీనికి తోడు దేశం పార్టి రాష్ట్రంలో అదికారము చేపట్టినప్పటి నుండి 25 వార్డు కౌల్సిలరు కాస్త వైసిపికి వ్యతిరేఖముగా మాట్లాడుతునే ఉన్నాడు. తెలుగు దేశం సభ్యులు మాట్లాడినప్పుడు వారికి మద్దత్తుగా కౌల్సిల్ సమావేశములో మాట్లాడము అలాగే కమీషనరు నిలదీయము జరుగుతోంది వీటిని అన్నింటిని బట్టి చూస్తే ఈయన దేశం వైపు చూస్తున్నారనే చర్చ చాలా రోజుల నుండి నడుస్తోంది. ఇలాంటి తరుణంలో అదివారము ఉన్నటుండి ఫిరోజ్‌తో పోటోలతో కనిపించడముతో నంద్యాలో పెద్ద చర్చ సాగుతోంది. మొత్తం మీద వైసిపిలో మరో వికెట్ పడినట్లేనా? దానికి కాలమే నిర్ణయించాలి మరి?

## ఆస్తి కోసం తండ్రిని హత్య చేసిన.. కుమారుడు

**- ముద్దాయిని చిప్పగిరిలో మీడియా ముందు హాజరు**
**- వివరాలు వెల్లడించి పత్తికొండ డిఎస్పీ**



**చిప్పగిరి, నవంబరు 10, ప్రభాతవార్త**
ఆస్తి కోసం సొంత కన్న తండ్రిని హత్య చేసిన కుమారుని భాగోతం ఎట్టకేలకు చిప్పగిరి పోలీసులు చేధించారు. వివరాలు ఇలా వున్నాయి. మండల కేంద్రమైన చిప్పగిరి గ్రామానికి చెందిన కురువ కారుమంచప్ప(62) సెప్టెంబరు 13వ తేదీన గుంతకల్లు ఆలూరు రోడ్డు పక్కన కౌలుకు చేసిన పొలంలో పక్కన చెట్టుకు వేలాడబడి అనుమానస్పద మృతిగా చిప్పగిరి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన విషయం పాఠకులకు విధితమే. అయితే కురువ కారుమంచప్ప భార్య ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును కొనసాగించారు. అయితే పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య ఆదేశాల మేరకు ఆలూరు సిఐ శ్రీనివాస్‌నాయక్ ఆద్వర్యంలో ఎస్ఐ సతీష్‌కుమార్, కర్నూలు టెక్నికల్ టీం కలిసి విచారణ సాగించి వాస్తవాలను వెలికి తీశారు. ఈ సందర్భంగా ఆదివారం రాత్రి పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య కురువ కారుమంచప్ప మృతికి గల వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ సందర్బంగా డిఎస్పీ విలేకర్లతో మాట్లాడుతూ పొలం కుమారుల భాగాల పంపకాలలో తేడాలు ఉన్నాయని పెద్దకుమారుడు శ్రీనివాసులు తండ్రిపై కక్ష్య పెంచుకుని, రోజు మాదిరిగా గుంతకల్ నుండి చిప్పగిరి వస్తాడని తెలుసుకుని కాపు కాచి హత్య చేసి పొలం పక్కన ఉన్న చెట్టుకు ఉరివేసినట్లు ముద్దాయి శ్రీనివాసులు చిప్పగిరి భంభం స్వామి దర్గా పక్కన తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఓ వద్ద వెళ్లి వాస్తవాలను తెలియజేసినట్లు తెలిపారు. దీంతో ముద్దాయి శ్రీనివాసులును పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేసి ముద్దాయిని చట్టప్రకారం రిమాండ్‌కు పంపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు సిఐ శ్రీనివాస్‌నాయక్, చిప్పగిరి ఎస్ఐ సతీష్‌కుమార్, కర్నూలు టెక్నికల్ టీం పోలీసులు సుబ్రమణ్యం, షబ్బీర్, భాస్కర్, రంగయ్య, రంజిత్‌కుమార్‌తో పాటు తదితర పోలీసులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మహిళ అఘోరి

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్10, ప్రభాతవార్త**
శ్రీశైలం భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్లను ఆదివారంనాడు నాగసాదు మహిళ అఘోరి దర్శించుకున్నారు. ముందుగా టోల్‌గెట్ వద్ద పోలీసులు అడ్డుకోవంతో అఘోరి బట్టలు కట్టుకోని వచ్చిన తరువాత పోలీసుల భద్రత నడుమ ఆలయ ప్రవేశం చేయడం జరిగింది. అనంతరం అమె తిరిగి విజయవాడకు పయనం అయి వేళ్లారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పి రామాంజినాయక్, శ్రీశైలం సర్కిల్ స్పెక్టర్ ప్రసాదరావు సిబ్బంది పాల్గొన్నారు.



## ఆకాశదీపం..

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్10, ప్రభాతవార్త**
కార్తికమాసం సందర్భంగా ఆదివారంనాడు సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ఆకాశదీపం వెలిగించబడింది. కాగా కార్తికమాసం ముగింపు వరకు కూడా ప్రతిరోజు ఈ దీపాన్ని వెలిగించడం జరుగుతుంది. ఆలయప్రధాన ధ్వజస్థంభానికి పై భాగమున ఈ ఆకాశదీపం నెలకొల్పబడుతుంది. అదే విధంగా ప్రతిరరోజు కూడా ధ్వజస్థంభం వద్ద ఈ ఆకాశదీపం వెలిగించడం జరుగుతుంది. కాగా ఈ సాయంత్రం ఈ ఆకాశదీప ప్రజ్వలనకు ముందుగా అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడింది. అనంతరం దీపప్రజ్వలన, దీపారాధన జరిపించబడుతుంది. ఈ ఆకాశదీపాన్ని వెలిగించినా, చూసినా సకల పాపాలు నశించి అనంతపుణ్యం కలుగుతుందని, వ్యాదులు తొలగి ఆయురారోగ్యాలు చేకురుతాయని చెప్పబడింది.



## కార్తికమాసం బందోబస్తుకు సూచనలు చేస్తున్న డిఎస్పి

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్10, ప్రభాతవార్త**



కార్తికమాసం రెండవ ఆదివారం కావడంతో శ్రీశైలక్షేత్రంలో భక్తుల రద్ది కొనసాగుతుంది. ఈక్రమంలోనే పాతళగంగ, సాక్షిగణపతి, క్షేత్రం నలువైపులు పోలిసులు గట్టి భద్రత చర్యలు చేప్పట్టారు. కార్తికమాసంకు వచ్చిన బందోబస్తుకు ఆత్మకూరు డిఎస్పి రామాంజీనాయక్ క్షేత్రపరిదిలో కలియ తిరుగుతూ పోలిసులకు తగు సూచనలు చెస్తున్నారు. అదే విధంగా శ్రీశైలంకు వచ్చిపోయే వాహనాల రద్దిని గమనిస్తు ఎక్కడ ట్రాపిక్ అంతరాయం కలుగకుండా తగు జాగ్రత్తలను తీసుకుంటున్నారు .పోలిసుల బందోబస్తు ఏర్పాట్లపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## శంకర్‌దాదా ఎంబిబిఎస్‌లు..దొరక్కపోతే..డాక్టర్లే..!

(మొదటి పేజీ తరువాయి ) :

**నొప్పి త్వరగా తగ్గేందుకే స్టెరాయిడ్స్ వాడకం:** గ్రామీణ ప్రాంతాల్లో కొందరు ఆర్‌ఎంపీలు నొప్పులంటూ తమ వద్దకు వస్తున్న ప్రజలకు ఆ నొప్పి నుండి త్వరగా ఉపశమనం కలిగించేందుకుఅడ్డగోలుగా స్టెరాయిడ్స్ ఇంజక్షన్లు వాడుతున్నటు తెలుస్తోంది.. చాలామంది డెంగ్యూ, చికెన్‌గున్యా బారిన పడిన వారే అధికంగా ఉన్నారు..కాగా ఈ నొప్పులు అనేవి కొందరిలో వారాల వ్యవధిలో తగ్గితే, మరి కొందరిలో నెలల తరబడి వాటి తీవ్రత కొనసాగుతూ ఉంటుంది.. అలాంటి వారిలో చాలా మంది నొప్పులు బాధ భరించలేక ఏదైన ఇంజక్షన్ ఇవ్వమని కోరుతుండడంతో వారికి ఈ స్టెరాయిడ్ వాడి కొత్త అనారోగ్య సమస్యలను తెచ్చుకుంటున్నారు..అంతటి శక్తివంతమైన మందును వైరల్ జ్వారాల వల్ల వచ్చే వాపులు నొప్పులు తగ్గడానికి అదికూడా జ్వరం వచ్చిన వెంటనే ఎక్కువ మోతాదులో వాడట తీవ్ర దుష్ప్రభావాలకు దారి తీస్తుంది..అనుభవజ్ఞులైన వైద్యులు తప్పని సరి అయితేనే తప్ప స్టెరాయిడ్స్‌ను సిఫారస్ చేయరని వైద్య నిపుణలు తెలుపుతున్నారు.. మారుమూల ప్రాంతాల్లో నకిలీ డాకర్లు ధనార్జనేధ్యేయంగా చికిత్స చేస్తూ వేలల్లో దండుకుంటున్నట్లు సమాచారం.. అంతేకాక ఏళ్ల తరబడి అనుమతులు లేకుండా క్లినిక్ నడిపిస్తున్నావైద్యాధికారులు పట్టించుకోవడం లేదు..

**అర్హత లేని డాక్టర్లు..అనుమతుల్లేని క్లినిక్‌లు:** నియోజకవర్గంలోని పరిసర మండలాల్లోని మారుమూల గ్రామాల్లో కనీస విద్యార్హతలు లేకుండానే ఆర్‌ఎంపీలుగా బోర్డు చేయించుకునిపెట్టుకుంటున్నారు.. ఇక క్లినిక్‌ల విషయానికొస్తే అంతే సంగతి.. గ్రామాల్లో ఆర్‌ఎంపీలు, క్లినిక్‌లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. ఎలాంటి అనుమతులు లేకుండా సరైన శిక్షణ లేకుండా కొన్ని ఏళ్లుగా ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్నన్నారు.. కొన్ని సందర్భాల్లో రోగులు తీవ్ర అస్వస్థతకు గురైతే వెంటనే కార్పొరేట్ల ఆసుపత్రులకు వెళ్లాలని లేదంటేప్రాణాలకే ప్రమాదమని సూచిస్తూ చేతులు దులుపుకుంటున్నారు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమే కాకుండా వారి నుండి అందిన కాడికి దండుకుంటున్నారు..ఎవరైనా చదువుకున్న వారు వైద్యం అందించేవారిని ప్రశ్నిస్తే నాకు తెలిసింది చేస్తా..ఎవరికి చెప్పుకుంటావోచెప్పుకో అనే సమాధానం చెబుతున్నారని పలువురు రోజులు ఆరోపిస్తున్నారు.. జిల్లాలో పలు మండలాల్లో ఆర్‌ఎంపీలు, పీఎంపీలు అర్హత లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తున్నా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించకపోవడంతో నకిలీ వైద్యంమూడు పువ్వులు, ఆరు కాయలుగా నడుస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.. ఇప్పటికైనా వైద్యాధికారులు స్పందించి అర్హత లేని నకిలీడాక్టర్లు, అనుమతులు లేని క్లినిక్‌లను గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..

## కార్తిక శోభతో శ్రీశైలక్షేత్రం

**(మొదటి పేజీ తరువాయి ) :** మల్లన్న దర్శనంకోరకు దారులన్ని వాహనాల రద్దిని తలపించాయి.అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతళగంగలో పుణ్యస్నానాలాచరించుకోని శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకున్నారు.శ్రీశైలం మహాపుణ్యక్షేత్రం కార్తికశోభతో కళకళలాడింది.ఆలయ గంగదార మండపం వద్ద కార్తిక దీపాలని వెలిగిస్తూ భక్తి శ్రద్దలతో తమను చల్లాగా చూడు స్వామి అంటూ మల్లన్న స్వామిని మనసార వేడుకుంటున్నారు.

**దర్శనం ఏర్పాట్లు:** కార్తికమాసంలో ప్రభుత్వ సెలవుదినాలు,కార్తిక సోమవారాలు మరియు కార్తికపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యాలో క్షేత్రానికి చేరుకోవడం జరిగింది.భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

సిబ్బందికి ప్రత్యేక విధులు:'- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం పర్యవేక్షకులకు,ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులను కేటాయించడం జరిగింది.

**దర్శనం ఏర్పాట్లు:** వేకువజామున గం.3.00లకు ఆలయ ద్వారాలు తెరచి,ప్రాతకాల పూజల అనంతరం వేకువజామున గం.4.30ల నుంచి సాయంకాలం గం.4.00ల వరకు దర్శనాలు కల్పించబడుతున్నాయి.అదే విధంగా తిరిగి సాయంత్రం గం.5.30ల నుంచి రాత్రి గం.11.00ల వరకు దర్శనాలు కొనసాగాయి.

ఈ రద్ది రోజులల్లో భక్తులకు స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.అదే విధంగా రద్దిరోజులలో గర్భాలయ అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి.రెండు విడతలుగా రుద్రహోమం,మృత్యుంజయహోమం జరిపించబడుతున్నాయి.గర్భాలయ ఆర్జిత అభిషేకాలు,సామూహిక ఆర్జిత అభిషేకాలు నిలుపుదల చేయబడ్డాయి.భక్తుల సౌకర్యార్థం శ్రీస్వామిఅమ్మవార్ల అలంకార దర్శనం మాత్రమే అవకాశం కల్పించబడింది.అదే విధంగా కార్తికమాసంలో మొత్తం 16 రోజులు (భక్తులరద్ది అధికంగా ఉండే రోజులు)శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం కూడా నిలుపుదల చేసి శ్రీస్వామివార్ల అలంకార దర్శనం మాత్రమే కల్పించబడింది.కాగా సాధరణ రోజులలో రోజుకు మూడు విడతలుగా సామూహిక ఆర్జిత అభిషేకములకు,శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి వీలు కల్పించబడుతుంది.

క్యూలైన్లలో అల్పాహారం:-కార్తికమాసంతా క్యూకాంప్లేక్స్‌లో వేచిఉండే భక్తులకు నిరంతరం అల్పాహారం మరియు మంచినీరు అందజేయబడుతున్నాయి.

## బోరుగడ్డ అనిల్‌కు మళ్లీ.. రాజమర్యాదలేనా..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ముద్దాయిలను తీసుకురావడం, సర్వసాధారణ విషయం. బోరుగడ్డ అనిల్ విషయంలో మాత్రం పోలీస్‌స్టేషన్‌కు తలుపులు ఎందుకు మూస్తారు. గేట్లు ఎందుకు వేస్తారు. అక్కడ ప్రత్యేక సెంట్రీలను ఎందుకు పెట్టారు. ఇది ఇప్పుడు ప్రస్తుత హాట్ టాపిక్. పోలీసులు ఇంకా వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా పనిచేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అందులో భాగంగా బోరుగడ్డ అనిల్‌ను పోలీస్‌స్టేషన్‌కు తీసుకురాగానే మొదట మాట్లాడే మాట ఫోన్ వచ్చిందా అని అడుగుతారని సమాచారం. ఎక్కడి నుంచి అంటే ఓ బడా నేత పేరు చెబుతాడని తెలుస్తోంది. అంతటితో పోలీసులు కిమ్మనకుండా అనిల్‌కు మర్యాద ఇస్తారనడంలో అతిశయోక్తి లేదు. అదే పరిస్థితి సోషల్ మీడియాలో అరెస్టు అయిన వారందరికి పోలీస్‌స్టేషన్‌లో జరుగుతుందని చర్చ జరుగుతోంది. అయితే కర్నూలు పోలీసులు కూడ ఒక ముద్దాయిని విచారించేందుకు పోలీసుస్టేషన్ తలుపులు వేసుకోవడం గేట్టు వేసుకోవడం బట్టి చుస్తుంటే సాధారణంగా కాకుండా వివిపి స్థాయిలో బోరుగడ్డ అనిల్‌కు మర్యాదలు చేశారని విమర్శలు. శుక్రవారం ఆయనను తీసుకువచ్చారు. శనివారం, ఆదివారం రెండురోజులు స్టేషన్‌లో ఉంచుకొని 150 ప్రశ్నలపై విచారణ జరిపారు. ఇందులో అతను ఇచ్చిన సమాధానాలు కూడ అతని ఇష్ట ప్రకారమే ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి రెండు రోజుల పాటు అనిల్‌కు రాజ మర్యాదలే చేశారా.. అనే అనుమానాలు పోలీసులు తిప్పి కొట్టలేని పరిస్థితిలో ఉన్నారు. అదే అనిల్‌ను తీసుకువచ్చి సెల్‌లో వేశారా వేసి ఉంటే ఫిర్యాదుదారులకు గానీ, మీడియాకు గానీ ఎందుకు చూపలేదు. అతనిని సెల్‌లో అసలు ఉంచలేదని అతనిని సెల్‌లో కేవలం నామమాత్రంగా కొద్దిసేపు ఉంచారని తర్వాత స్టేషన్‌లో గదిలో కుర్చీలో దర్జాగా కూర్చోబెట్టి విచారించారని తెలుస్తోంది. ఏది ఏమైనా బోరుగడ్డ అనిల్ ఒక సాధారణ ముద్దాయి మాత్రమే అని పోలీసులు గుర్తించి సాధారణ ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సి ఉంది. కానీ అతనిని బయటకు చూపించకుండా తలుపులేసి, గేట్లు వేసి కాపలా పెట్టి విచారించి తమ స్వామి భక్తిని నిరూపించుకున్నారని విమర్శలు గుప్పుమంటున్నాయి.

## చిరు దుకాణాల యజమానులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

– టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య

**కౌతాళంరూరల్, నవంబర్10, ప్రభాతవార్త;** చిరు దుకాణాల యజమానులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం కౌతాళంలో టీడీపీ నాయకులు మూకన్న చిరు దుకాణాన్ని టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారులకు, కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఏ సమస్య వచ్చిన తనదృష్టికి తీసుకురావాలని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వెంకటపతిరాజు, సొద్రి బసవరాజు, సుబ్బరాజు, కురువ వీరేష్, డా.రాజానంద్, నీలకంఠరెడ్డి, గిరి, తెలుగు యువత నాయకులు సురేష్‌నాయుడు, జనసేన నాయకులు రామాంజనేయులు, లక్కే గోవిందు, శివ, చూడి గురు, అమ్ముమలి, శ్రీరామ్, లింగేష్, బద్రి, గొట్టయ్య, విజయ్, బసవ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు..!

– దౌల్తాపురం సచివాలయం ఆకస్మిక తనిఖీ

చిప్పగిరి,నవంబరు 8,ప్రభాతవార్త :

సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ ఆదేశాలను ధిక్కారం చేసి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని చిప్పగిరి ఎంపిడిఓ అల్లాబకాష్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దౌల్తాపురం సచివాలయాన్ని ఎంపిడిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఆదేశాలను ఏ విధంగా పాటిస్తున్నారని ప్రజలకు అందుబాటులో ఉన్నారా..లేదా..అని అడిగి తెలుసుకున్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సమయపాలన ప్రతి ఉద్యోగి పాటించాలని సూచించారు. ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రజల దరికి చేరేందుకు ప్రతిఒక్క అధికారి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధీర్ కుమార్,రెవెన్యూ కార్యదర్శి పెద్దన్న,సిబ్బంది పాల్గొన్నారు.

## ఎబిసిడి వర్గీకరణపై మాలలు అందరు ఐక్యంగా పోరాటం చేయాలి

: మాలకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మురహరి దాసు
: అన్నదమ్ములల కలిసిమెలసి ఉన్న దళితులను వేరుచేసేది ఎవరు
: రిజర్వేషన్‌ల పేరులతో రెండు వర్గాల మధ్య చిచ్చు
: మాలల గర్జనను విజయవంతం చేసే విదంగా తరలిరాండి



**ఆత్మకూరు, నవంబర్10,ప్రభాతవార్త:** రెండు దళితుల వర్గాల మధ్య ఎబిసిడి వర్గీకరణ పేరుతో చిచ్చుపెడుతూ దేశ వ్యాప్తంగా దళితులను వేరుచేసే విదంగా రాజకీయాలు చేయడం సరైందికాదని మాలకుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మురహరి దాసు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఇందిరానగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎబిసిడి వర్గీకరణ రిజర్వేషన్‌లపై మాలలు అందరు ఐక్యంగా పోరాటం చేసేందుకు తరలి రావాలని పిలుపు నిచ్చారు. ముఖ్యంగా మాలలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందలేక ఉపాధి అవకాశాలు లేక అడుగు అంటిపోతున్న మాలలకు రిజర్వేషన్ పేరుతో ఎబిసిడి వర్గీకరణ చేయాలనే విషయాన్ని మాలలందరు దృష్టిలో ఉంచుకోవాలని గుర్తు చేశారు. డిసెంబర్ 15న అనంతపురం జిల్లాలో జరిగే రాయలసీమ మాలల సింహగర్జనకు పెద్దఎత్తున్న తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేసే విదంగా మాలలు తమ హక్కులను సాధించుకునేందుకు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

## ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ సమావేశం

– నూతన కమిటీని ప్రకటించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రతాప్ ధనుంజయ్

**బనగానపల్లె, నవంబర్10, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని బీసీ కాలేజి హాస్టల్ నందు ఏఐఎస్ఎఫ్ బనగానపల్లె మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాప్, ధనుంజయ్, జిల్లా కోశాధికారి సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బనగానపల్లె మండల అధ్యక్ష, కార్యదర్శులుగా మహేంద్ర, ప్రశాంత్‌లతోపాటు తొమ్మిది మంది విద్యార్థి నాయకులతో బనగానపల్లె మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, బీసీ కాలేజి హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## బుడగజంగాల కాలనీలోకి గత ఐదు నెలలుగా వెళ్లని ఎండియు వాహనం

– సరుకులు పంపిణీ చేయని రేషన్ డీలర్

– రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు

**హోళగుంద, నవంబర్10, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలైనా బుడగజంగాల కాలనీలోకి ఎండియు వాహనం రావడంలేదని బుడగజంగాల కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రమైన హోళగుందలోని రాజానగర్, ఎసీ్స కాలనీల్లోకి ఎండియు వాహనాలు వెలుతున్నాయని అయితే పక్కలోనే ఉన్నా బుగడజంగాల కాలనీలోకి ఎండియు వాహనం రావడంలేదని ఆ కాలనీకి చెందిన కార్డుదారులు రామాంజి, మల్లేష్, సుంకమ్మ, చిన్న మారెమ్మ, రామయ్య, నరసప్పలు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయం పై డీలర్‌ను అడగ్గా రేషన్ దుకాణం దగ్గరకు వచ్చి రేషన్ సరుకులు తీసుకోవాలని డీలర్ సూచించారన్నారు. గతంలో మా కాలనీలోకి ఎండియు వాహనం వచ్చేదని ఇప్పుడు ఎందుకు రావడంలేదని అడిగితే మీకు సరుకులు కావాలంటే రేషన్ దుకాణం దగ్గరకు రావాల్సిందేనని చెబుతున్నారన్నారు. బుడగజంగాల కాలనీలో ఉన్న వికలాంగులు, వృద్దులైన కార్డుదారులు ఉన్నారని వారు ఎలా వస్తారని ప్రశ్నిస్తే మీకు సరుకులు కావాలంటే రేషన్‌దుకాణం దగ్గరకు వస్తేనే సరుకులు ఇస్తామని చెబుతున్నారన్నారు. సరుకులు కావాలంటే రేషన్ దుకాణం దగ్గరకు రావాల్సిందేనని లేకుంటే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండంటూ కార్డుదారుల పై డీలర్ దబాయిస్తున్నాడని వారు వాపోతున్నారు. అయితే అలాట్‌మెంట్ రికార్డుల్లో మాత్రం బియ్యం, చక్కెర, కందిబేడలు ఇచ్చినట్లు రికార్డుల్లో నమోదుచేసి కార్డుదారుల కడుపుకొడుతున్నారని వారు తెలియజేశారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా వారు పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికైనా బుడగజంగాల కాలనీవాసులు ఎండియు వాహనం ద్వారా రేషన్ సరుకులు పంపిణీ చేయాలని వారు కోరుచున్నారు. దీని పై డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్ వివరణ కోరగా ఇప్పటికే ఆ డీలర్‌ను హెచ్చరించామని మరో రెండు రోజుల్లో సమసయ్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. ఈ కారయ్రక్రమంలో చిన్న మారెమ్మ, జంబక్క, సుంకమ్మ, బీమక్క, మల్లేష్, గోవిందు, బీమప్ప, బుడగజంగాల కాలనీవాసులు పాల్గొన్నారు.

## టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో ది రిటైల్ మండి మర్చంట్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం

– సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ ఇందిరారెడ్డి

– బీసీ ఇందిరారెడ్డికి ఘనస్వాగతం పలికిన టంగుటూరి శీనయ్య బృందం

**బనగానపల్లెరూరల్, నవంబర్10, ప్రభాతవార్త:** ఇటీవలే బనగానపల్లె ది రిటైల్ మండి మర్చంట్ అసోసియేషన్‌ను టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారు. ఈ మేరకు టంగుటూరి శీనయ్య సహకారంతో ది రిటైల్ మండి మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా జక్కా శ్రావణ్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగానే ఆదివారం సాయంత్రం పట్టణంలోని స్థానిక పోస్టాఫీస్ ఆవరణంలో గల భవనంలో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి, పెండేకంటి కిరణ్ కుమార్ హాజరయ్యారు. ముందుగా బీసీ ఇందిరారెడ్డి అక్కడికి చేరుకోగానే టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో పలువురు మండి మర్చంట్ అసోసియేషన్ సభ్యులు బాణసంచా పేల్చి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె ది రిటైల్ మండి మరచ్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అదే విధంగా మండి మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందరు కలిసి ఐకమత్యంగా ఉండాలని సూచించారు. వారికి ఏమైనా సమస్యలు ఉంటే అందరు కలిసి పోరాడి వాటిని అధిగమించాలన్నారు. బనగానపల్లె పట్టణం వ్యాపారానికి అనువైన ప్రాంతమని కావునా చాలా మంది వ్యాపారులు గ్రామీణ ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి వారి వ్యాపారాలను ప్రారంభిస్తున్నరన్నారు. తమ వ్యాపారాల్లో ఎలాంటి సమసయ్యలు వచ్చినా రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో తన వంతు తోడ్పాటునందిస్తానని బీసీ ఇందిరారెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతోనే నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ది రిటైల్ మండి మర్చంట్ అసోసియేషన్ సభ్యులకు వారి వారి వ్యాపారాభివృద్ధికి బీసీ కుటుంబ సభ్యుల సహకారంతో తన వంతు కృషి చేస్తానని టంగుటూరి శీనయ్య భరోసానిచ్చారు. అదే విధంగా బీసీ కుటుంబ సభ్యులకు ఆర్యవైశ్యులతో గత నలభై సంవత్సరాల నుండి అనుబంధం ఉందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సోదరుడు, బనగానపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి గత ఇరవై సంవత్సరాల క్రితమే సర్పంచ్‌గా సేవలు అందించడం జరిగిందని ఆయన చేసిన అభివృద్ధి పనులు మరువలేనివన్నారు. దీంతో ఆయనకు పట్టణంలోని ప్రతి ఒక్కరితో కులమతాల బేధాలు లేకుండా అందరితో అనుబంధం ఉందని ఈ సందర్భంగా టంగుటూరి శీనయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జక్కా శ్రావణ్, ఎస్ఎస్ఎం మురళీ, ఆకుల రామకృష్ణ, జి.వి.కృష్ణ, వెంకటేష్, జక్కా నాగరాజు, జక్కా గోపాల్, జక్కా సుబ్రహ్మణ్యం, కాసుల జంగంశెట్టి, ఆయిల్ రమణ తదితర మండి మర్చంట్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్10, ప్రభాతవార్త

లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

## భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు

**హోళగుంద, నవంబర్10, ప్రభాతవార్త:** కార్తీకమాసం రెండవ ఆదివారం సందర్భంగా రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన శ్రీ మాలమల్లేశ్వరస్వామి దేవాలయం దేవరగట్టు భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా దేవరగట్టులో మాల మల్లేశ్వరసా్వములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో భాగంగా స్వామి వార్లకు అభిషేకం, బిల్వార్చన, బండారు ఆర్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆకు పూజ తదితర విశేష పూజలు అర్చకులు మల్లయ్యస్వామి, మహేష్‌స్వామిలు నిర్వహించారు. అలాగే వచ్చిన భక్తులు కుంకుమ, బండారు అంటిస్తూ గిరి పైకి ఎక్కి తమ మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ తరుపున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## హైందవ శంఖారావం సభను జయప్రదం చేయండి

**ఆత్మకూరు,నవంబర్10,ప్రభాతవార్త:** విజయవాడలో హిందు ధర్మ పరిరక్షణకై 2025 జనవరి 5వతేదిన జరిగే హైందవ ధర్మ రక్షణ ధార్మిక సంఘాలు, హైందవ సోదరులందరు కలసి జయప్రదం చేయాలని ఆర్ఎస్ఎస్, విహెచ్‌పి, సమరసతా సేవా పౌండేషన్ ప్రతినిధులు లక్ష్మినారాయణ, శేషసాయి, అపర్ణ, దీపికలు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మంటపంలో ఆత్మకూరు ఖండస్థాయి హైందవ శంఖారావం సన్నహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాదాయ, ధర్మదాయ శాఖలో పనిచేస్తున్న అన్యమతస్తులను తొలగించాలని, ఆలయాల్లో అపచారాలకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. రాజకీయ ప్రమేయం లేకుండా ఆలయాల ట్రస్టు బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయాల పరిసరాలలో హిందువులకు మాత్రమే దుఖాణాలను కేటాయించాలన్నారు. దేవాలయాల భూముల్లో నిర్మించిన అన్యమస్తుల కట్టడాలను తొలగించాలని, దేవాలయాల ఆదాయం ధర్మప్రచారానికి ఉపయోగించాలని తెలిపారు. 2025 జనవరి 5న హైందవ శంఖారావం బహిరంగ సభకు హిందు ధార్మిక సంఘాల ప్రతినిధులు, హైందవ సోదరులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కారయ్రక్రమంలో గారుడాద్రి సుదర్శన్, వాసుదేవరెడ్డి, శ్రీధర్‌గుప్తా, బానుమూర్తి, ఆవులరెడ్డి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధికి దాతల విరాళం



**బనగానపల్లె, నవంబర్10, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం ఆలయ అభివృద్ధి కొరకు మదనపల్లె వాస్తవ్యులు శంకరపు భాస్కర్ వారి కుటుంబ సభ్యులు ఆలయ కార్యనిర్వహణాధికారిణి మరియు అసిస్టెంట్ కమిషనర్ జి.కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిల సమక్షంలో ఆలయ అర్చక, వేద పండితులకు రూ.25వేలు అందజేశారు. అలాగే మదనపల్లె వాస్తవ్యులు బొమ్మిశెట్టి ఉదయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.25వేలు ఆలయ కార్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిల సమక్షంలో ఆలయ అర్చకులు, వేదపండితులకు విరాళం అందజేశారు. అనంతరం దాతలచే ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి ఆలయ మరాయ్యదలతో శాలువకప్పి తగు విధంగా సత్కరించారు.

## శ్రీ నెరనికి లింగేశ్వరస్వామి పట్ట దేవర మహోత్సవం

**హోళగుంద, నవంబర్10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నెరనికి గ్రామంలో శ్రీ బీరప్ప, శ్రీ నెరనికి లింగేశ్వరస్వామి దేవాలయ ఆవరణంలో శ్రీ నెరనికి లింగేశ్వరస్వామి పట్ట దేవర మహోత్సవం తేదిని రవిశాస్త్రి చేతుల మీదుగా నిర్ణయించారని గ్రామస్తులు తెలిపారు. 8/3/2025 దేవత కార్యక్రమం, 9/3/2025న నెరనికి లింగేశ్వరస్వామి పట్ట దేవర మహోత్సవం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెరనికి గ్రామస్తులు సోమప్ప, బీరప్ప, అయ్యలప్ప, మహేష్ స్వామి, మఠం మహేష్, మహనంది, గ్రామస్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వెల్దుర్తికి చేరిన మాలల పల్లెబాట ర్యాలీ

– ర్యాలీలో పాల్గొన్న మాల మహానాడు నాయకులు..

**వెల్దుర్తి,నవంబర్10,ప్రభాతవార్త :** మాలల పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం వారు చేపట్టిన ర్యాలీ వెల్దుర్తికి చేరుకుంది.ఈ ర్యాలీలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు ధర్మరాజకుమార్,జిల్లాఅధ్యక్షులు కోట్ల రమేష్‌బాబుతో పాటు సీనియర్ నాయకులు వీరభద్రుడు,మండల నాయకులు పాల్గొన్నారు.వారి ర్యాలీ కొత్తబస్టాండ్ నుంచి పాతబస్టాండ్‌కు చేరుకుంది.అక్కడ అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవించకుండా వర్గీకరణ అంటూ తన ఉద్యమాన్ని బలపరుస్తున్నది తప్ప మాదిగలకు న్యాయం చేయలేదన్నారు.ఎస్సీ వర్గీకరణ తాము చేశామని చెప్పుకుంటున్న పెద్దమనుషులది విజయమే కాదన్నారు.అనంతరం వెల్దుర్తి మండల మాల మహానాడు అధ్యక్షులుగా లింగం శ్రీనివాసులును,కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు ధర్మరాజకుమార్, జిల్లాఅధ్యక్షులు కోట్ల రమేష్‌బాబుతో పాటు సీనియర్ నాయకులు వీరభద్రుడు,రామ్మోహాన్ బి.వెంకటేశ్వర్లు,వెల్దుర్తి మండల అధ్యక్షులు లింగం శ్రీనివాసులు,నాయకులు డాక్టర్.రాజశేఖర్, మహాసేన,అక్కెం మధు,రంగస్వామి,కోలకంటి మధుబాబు,ముక్క తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మ పురస్కారం అందుకున్న పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి

**నంద్యాల టెక్కె, నవంబర్ 10, ప్రభాతవార్తః** నంద్యాల పట్టణం ఎన్‌జిఓ కాలనీలో శ్రీగురురాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డా.పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి అత్యుత్తమైన ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. దస్తగిరి రెడ్డి చేసిన సేవా కార్యక్రమాలను గుర్తించి ఆయనకు ఆదివారం ఇండియా బుక్ అఫ్ రికార్డును ప్రధానం చేశారు. ఎన్‌జిఓ కాలనీలోని గురురాఘవేంద్ర విద్యాసంస్థల ఆధ్వర్యంలో బృందావనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దస్తగిరిరెడ్డికి న్యాయనిర్ణేత డా.ఎఎన్ వసుధారాణి ముఖ్య అతిథిగా హాజరయి అవార్డును ప్రధానం చేశారు. బ్యాంకింగ్ రంగంలో విశిష్ట సేవలు అందించి తన ఉద్యోగానికి రాజీనామా చేసి తనలాగే ఎంతో మంది విద్యార్థులను బ్యాంకింగ్ రంగంలో చూడాలన్న లక్ష్యంతో శ్రీగురురాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్‌ను స్థాపించిన ఆయన సుమారు 42,500 మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారు. అలాగే తన స్వగ్రామం అయిన మంగపల్లి గ్రామంలో తమ తండ్రి తిమ్మారెడ్డి పేరిట ఉచితంగా ఆసుపత్రి స్థాపించి రోగుల కోసం ఉచితంగా అంబులెన్స్ సౌకర్యం కల్పించారు. సేవా గుణాన్ని కలిగిన దస్తగిరిరెడ్డికి ఇలాంటి అవార్డు రావడం చాల సంతోషంగా ఉందని ముఖ్య అతిథులుగా హాజరయిన డా.రామకృష్ణారెడ్డి, డా.రవికృష్ణ, కర్మాగారాల డిప్యూటి చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం వి శివకుమార్‌రెడ్డి, ఒంటేరు శ్రీనివాసరెడ్డిలు పేర్కొన్నారు. ఇండియన్ బుక్ అఫ్ రికార్డు ప్రతినిధి డా.వసుధారాణి మాట్లాడుతూ డా.పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని అందుకు గుర్తుగా విశిష్టమైన ఇండియా బుక్ అఫ్ రికార్డు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వివిధ బ్యాంకుల్లో స్థిరపడేలా చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గురురాఘవేంద్ర విద్యాసంస్థల డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలి రెడ్డితో పాటు ఉద్యోగాలు సాధించిన బ్యాంకు ఉద్యోగులు, పట్టణ ప్రముఖులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 20 సంవత్సరాల తర్వాత ఒక్కటైన పూర్వపు విద్యార్థులు

–వెల్దుర్తిలో 2003-04బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

వెల్దుర్తి,నవంబర్10,ప్రభాతవార్త



20 సంవత్సరాల తర్వాత 2003-04 బ్యాచ్‌కు చెందిన పదోతరగతి పూర్వపు విద్యార్థులు వెల్దుర్తి బాలుర ఉన్నతపాఠశాలలో ఆదివారం ఒక్కటయ్యారు.వారు చదువుకున్న రోజులను గుర్తుచేసుకొని ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకున్నారు.తమకు చదువు చెప్పిన గురువులను పూలు,మేళతాళాలు, బాణసంచా కాల్చుతూ స్వాగతం పలికారు.గురువులను వారు సన్మానించారు.పూర్వపు విద్యార్థులందరు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ బి.హరిక్రిష్ణ, శ్రావణ్‌కుమార్,సుధాకర్,జాకీర్‌బాష, క్రిష్ణప్రసాద్, సంజీవ్ కుమార్, బాలరంగస్వామి,షఫి,సాజిద్‌బాష, రామాంజనేయులు,సతీష్‌కుమార్, వీరేష్, శ్రీనివాసులు, వెంకటేష్,లక్ష్మన్న,యల్లక్రిష్ణ,రవికుమార్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందాం..

:- ఏపి రైతుసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య

**పత్తికొండ,నవంబరు 10,ప్రభాతవార్త :** వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందామని ఏపి రైతుసంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక చదువుల రామయ్య భవన్‌లో ఏపి రైతుసంఘం నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు పెద్ద ఈరన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పి రామచంద్రయ్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు పూనుకుంటున్నాయని విమర్శించారు. దేశానికి అన్నవస్త్రాలను అందించే అన్నదాత రైతుల ఆత్మహత్యలను నివారించాలన్నారు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించేందుకు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేలు తక్షణమే రైతుల ఖాతాల్లో జమచేయాలన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా కృషి చేద్దామన్నారు. ఈ సమావేశం నియోజకవర్గ అధ్యక్షులు పెద్ద ఈరన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య,నియోజకవర్గ కార్యదర్శి ఉమాపతిలు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక : ఏపి రైతుసంఘం నియోజకవర్గ కమిటీని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి రాజాసాహెబ్ ప్రకటించారు. నియోజకవర్గ అధ్యక్షులుగా ఉమాపతి,ఉపాధ్యక్షులుగా రామానాయుడు,నాగిరెడ్డి,పెద్ద ముని,సహాయ కార్యదర్శులుగా సిద్దలింగప్ప,కాశీ విశ్వనాథ్,హనుమన్న,గౌరవ అధ్యక్షులుగా కారన్న, కోశాధికారిగా మద్దిలేటిలు ఎంపికైనట్లు తెలిపారు.

## శ్రీ రాజేశ్వరీ టెట్ విజేతలకు అభినందన కార్యక్రమం



**నంద్యాల టెక్కె, నవంబర్ 10, ప్రభాతవార్తః** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన టెట్ ఫలితాల్లో అత్యున్నత ర్యాంకులు సాధించిన శ్రీరాజేశ్వరీ కోచింగ్ సెంటర్ మరియు జోయ కోచింగ్ సెంటర్‌లకు చెందిన అభ్యర్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరయి టెట్ ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు. ఎస్‌జిటిలో 136 మార్కులతో బి నారాయణమ్మ జిల్లా మొదటి ర్యాంకు సాధించగా, స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో 134 మార్కులతో ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొదటి ర్యాంకు సాధించిన నిహాతో పాటు వందశాతం టెట్ అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించినందుకు వారిని ఫిరోజ్ అభినందించారు. ఈసందరభ్రంగా ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా టెట్ ఫలితాల్లో ఉతీ్తర్ణత శాతం తగ్గినప్పటికి నందాయ్ల ప్రాంత అభ్యర్థులు మంచి ర్యాంకులు సాధించడం ఎంతో శుభపరిణామం అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంత డిఎస్సీ అభ్యర్థులకు ముస్లీం మైనార్టీలకు జోయ ఉర్దు కోచింగ్ శ్రీరాజేశ్వరీ కోచింగ్ సెంటర్‌ల దావ్రా ఉచిత శిక్షణ ఇవ్వడం ద్వారా మంచి ర్యాంకులు సాధించారని డిఎస్సీలో కూడ ఉద్యోగాలు సాధించి నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఫిరోజ్ తెలిపారు. ఈకార్యక్రమంలో కోచింగ్ సెంటర్ డైరెక్టరు గంగాధర్, రమేష్, పీరా సాహెబ్, జిలాని, శ్రీకాంత్, మధు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

పత్తికొండ, నవంబరు 10,ప్రభాతవార్త

పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద అర్బన్ సిఐ జయన్న ఆదివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ జయన్న వాహనదారుల రిజిస్ట్రేషన్ పత్రాలు,లైసెన్స్,ఇన్సూరెన్స్ తదితర పత్రాలు తనిఖీ చేసి పలు సూచనలు,సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి వాహనానికి సంబంధిత రికార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను తీసుకెళ్ల రాదన్నారు. వాహనాలకు,డ్రైవర్లకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు లైసెన్స్,ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్‌లు సరిగా లేకపోతే జరిమానాతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్‌చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు.

## విద్యుత్ కోతలతో పరిశ్రమలకు ఇబ్బందులు

వెల్దుర్తి, నవంబర్10, ప్రభాతవార్త

విద్యుత్ కోతలతో చిన్నతరహా,పెద్దతరహా పరిశ్రమలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు నిర్వాహకులు ఆదివారం తెలిపారు.వెల్దుర్తి మండలంలో గత కొన్ని రోజులుగా విద్యుత్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు ఉండదో తెలియడం లేదని వాపోతున్నారు.విద్యుత్ లేనిదే ఎలాంటి పనులు జరగవు.ఫ్యాక్టరీలలోని మోటర్లు సైతం కాలిపోతున్నాయని వారు ఆవేదన చెందుతన్నారు.విద్యుత్ కోతలు ఉంటే తమకు సమాచారం ఇచ్చి కోతలు విధిస్తే మంచిదన్నారు.ఇలా సమయపాలన పాటించకుండా కోతలతో తీవ్ర అవస్థలు పడుతున్నామన్నారు.విద్యుత్ మీద ఆధారపడి ఫ్యాక్టరీలలో పనిచేసుకొనే కూలీలు సైతం ఇబ్బందికి గురవుతున్నారు.ఈ విషయంపై విద్యుత్ అధికారులను సంప్రదిస్తే వారు ఫోన్ తీయడం లేదని పారిశ్రామికవేత్తలు చెబుతున్నారు.ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి అనధికార విద్యుత్ కోతలు ఆపేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

## వికలాంగుల ఆదరణ సేవా సమితి నూతన కమిటీ ఎన్నిక

**ఆళ్లగడ్డ, నవంబర్ 10, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ మండలం మిట్టపల్లి గ్రామంలో వికలాంగుల ఆదరణ సేవా సమితి నూతన కమిటీని ఆదివారం ఆళ్లగడ్డ మండల పరిధిలోని మిట్టపల్లె గ్రామ సమావేశంలో ఎన్నుకున్నారు. కమిటీ గ్రామ ప్రసిడెంట్‌గా గడ్డం లక్ష్మీదేవి, వైస్ ప్రసిడెంట్‌గా ఓబులేసు, సెక్రెటరీగా చిన్న నారాయణ, మరి కొందరు గ్రామనాయకులుగా నియమితులయ్యారు. వీరిని వికలాంగుల ఆదరణ సేవా సమితి వ్యవస్థాపకులు జజ్జూరి మరియదాసు నియమించి నియామక పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు 2016 చట్టం ప్రకారం రావాల్సిన రాయితీలు ఎన్నో ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహారిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వికాలంగులకు రావాల్సిన హక్కులను వెంటనే నెరవేర్చాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రుద్రవరం మండల వికలాంగుల అధ్యక్షులు అబ్దుల్, కొత్తూరు, మందలూరు, మిట్టపల్లి గ్రామ వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ మాజీ సైనికుడు... రాజకీయానికి ప్రజా సేవకుడు.. కుటుంబానికి రైతు...!

: 2వవార్డు కౌన్సిలర్‌గా ప్రజా సేవ
: వ్యవసాయంపై మక్కువపెంచుకోని ప్రతి సంవత్సరం లక్షలో ఆదాయం
: దేశానికి సేవ చేసే బాగ్యం నా అదృష్టంగా బావించ
: దేశ సరిహద్దులో రక్షణ సైనికుడిగా విధులు
: తల్లి దండ్రుల ఆశయం కోసం రాజకీయంలో అడుగు పెట్టా





**ఆత్మకూరు,నవంబర్10,ప్రభాతవార్త:** దేశ ప్రజల కోసం సరిహద్దులో రాత్రిపగలు అని తేడా లేకుండా తల్లిదండ్రుల ఆశయం కోసం ఆర్మిలో ఉద్యోగం సాధించి విధి నిర్వహణ పూర్తి చేసుకోని ఆర్మిలో మాజీ సైనికుడిగా ఉంటూ దేశ రక్షణ కోసం ప్రాణాలను ప్రణంగా పెట్టి సైనిక దళానికి పదవి విరమణ చేసి అంతటితో తన కర్తవ్యాన్ని ఎక్కడా ఆపకుండా ఉన్నత విజయాలు సాధించాలనే లక్ష్యంతో దేశానికి సైనికుడిగా.. ప్రజలకు రాజకీయ నాయకుడిగా.. కుటుంబానికి అండగా నిలిచేందుకు రైతుగా ఉంటూ నేటి యువతరానికి అన్ని రంగాలలో ఆదర్శంగా నిలచిన మాజీ సైనికుడు ఆత్మకూరు మున్సిపాలిటి పట్టణ 2వ వార్డు కౌన్సిలర్ మారుబోతుల విజయ్‌పై ప్రత్యేక కథనం.. ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగం పొంది ఆర్మిలోనే దేశం కోసం ఇతర దేశాలతో సరిహద్దులో తుపాకుల మోత మోగించి నేటి యువతరానికి మారుబోతుల విజయ్ ఆదర్శంగా నిలిచారని చెప్పవచ్చు. 2019 మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేసి వైసిపి పార్టీ అభ్యర్థిగా 2వ వార్డు కౌన్సిలర్‌గా గెలుపొంది ప్రజలకు అనేక సేవలు అందిస్తున్నారు. కుటుంబంలో తల్లి మారుబోతుల రామలక్ష్మిదేవి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా రాజకీయంగా ముందుకు వెళ్లారు. ఇదే క్రమంలో తండ్రి మారుబోతుల స్వామిరైతుగా ఉంటూ మరోవైపు రాజకీయ నాయకుడుగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇదే తరహాలోనే తల్లిదండ్రులను గౌరవించుకుంటూ దేశానికి ఆర్మిలో ఎన్నో సేవలు అందించి పదవి విరమణ తీసుకోని నేడు ప్రజా సేవకుడిగా, కుటుంబ పోషణ కోసం రైతుగా ఉంటూ సొంతంగా పొలంలో సాగు చేసుకుంటూ లక్షలో ఆదాయం పొందుతున్నారు.

**వ్యవసాయం అంటే నాకు చాల ఇష్టం...** దేశ ప్రజల రక్షణ కోసం ఆర్మిలో ఉద్యగం చేసి దేశ సైనికుడిగా ఇతర దేశాలతో పాటు భారతదేశ సరిహద్దులో రాత్రి పగలు లేకుండా ప్రాణాలను ప్రణంగా పెట్టి దేశంపై వచ్చే ఇతర దేశాల సైనికులను ఎదుర్కొన్ని విధి నిర్వహణలో భాగంగా మాజీ సైనికుడిగా గుర్తింపు తెచ్చుకోవడం జరగిందన్నారు. పదవి విరమణ తీసుకున్న తర్వాత వార్డులో ప్రజా సేవకుడిగా ఉంటూ రాజకీయ నేపధ్యంలో కుటుంబానికి పోషించుకునేందుకు వ్యవసాయంపై దృష్టి సారించారు. ఖరిఫ్ సాగులో పచ్చిమిర్చి పంట వేసి అధిక లాభాలు పొందానన్ని హర్శం వ్యక్తం చేశారు. రభిసాగులో మినుము పంట సాగును 6ఎకరాల విస్తీర్ణంలో కొనసాగిస్తున్నానని తెలిపారు. ఒక్కవైపు దేశానికి మాజీ సైనికుడిగా సేవలు మరోవైపు వార్డు ప్రజలకు రాజకీయ నాయకుడిగా ఉంటూ కుటుంబ జీవనానికి రైతు అవతారంలో ఉంటూ నేడు మారుబోతుల విజయ్‌ను పలువురు యువతకు ఆదర్శంగా నిలచారని చెప్పవచ్చు. రాజకీయంగా తల్లిదండ్రుల ఆశయం కోసం ఉన్నత చదువులు చదివి దేశ ఆర్మిలో సైనికుడిగా తుపాకి పట్టి దేశ సరిహద్దులో రక్షణగా ఉండి నేడు రైతు శ్రామికుడిగా తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేశారు.

## వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు జేఏసి ఆధ్వర్యంలో చలో చీరాల



**ఆలూరు,నవంబరు 8,ప్రభాతవార్త :** వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు జేఏసి ఆధ్వర్యంలో చలో చీరాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాలమహానాడు కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి హెబ్బటం వన్నూరప్ప తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా మల్లెల వెంకటరావు అధ్యక్షతన జరగబోయే చలో చీరాల కార్యక్రమాన్ని రాష్ట్రంలోని మాలల,అన్ని సంఘాల నాయకులు వర్గాలుగా కాకుండ మాల ఉపకులాలన్నీ ఐక్యత చాటి రాయలసీమలో ఉన్న మాల సంఘాల నాయకులందరు చీరాలలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వన్నూరప్ప పిలుపునిచ్చారు.

## మహిళలకు చదవడం, రాయడం నేర్పించాల్సిన బాధ్యత వాలంటీర్‌పై ఉంది..!

**దేవనకొండ,నవంబరు 8,ప్రభాతవార్త**

చదువురాని మహిళలకు చదవడం,రాయడం,చిన్న చిన్న లెక్కలు చేయడం స్వఛ్ఛందంగా నేర్పించాల్సిన బాధ్యత వాలంటీర్ టీచర్‌పై ఉంటుందని ఈఓఆర్‌డి సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయం స్త్రీశక్తి భవన్‌లో యుఎల్ఎల్ఏఎస్(ఉల్లాస్) అండరాస్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ అనగా సమాజంలోని అందరికి జీవితకాల అభ్యసనము అనే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చదువురాని మహిళలకు చదవడం,రాయడం, లెక్కలు చేయడం వంటివి నేర్పించే అంశాల గురించి వాలంటీర్ టీచర్లకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వాలంటీర్ 10మంది చదువురాని మహిళలకు చదవడం, రాయడం,చిన్న చిన్న లెక్కలు చేయడం వంటివి నేర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్య క్రమం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి వయోజన విద్యాశాఖ,వెలుగు డిపార్ట్‌మెంట్ ఎస్ఈఆర్‌పి శాఖ తరుపున ఈ కార్యక్రమం చేయవలెనని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నందున ఈ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మండల ప్రయోజన విద్యాశాఖ సూపర్‌వైజర్ రమణయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డి సిసి నరసన్న,వెలుగు సిబ్బంది సిసిలు,విఓఏలు,ఆయా గ్రామాల నుంచి వచ్చిన వాలంటీర్ టీచర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

– సర్పంచ్ శిల్పారెడ్డి, వైసీపీ నాయకుడు గురునాథ్‌రెడ్డి
– 15వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులు చేపడతాం



**కౌతాళంరూరల్, నవంబర్10, ప్రభాతవార్త;** మంత్రాలయం వైసీపీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుస్తామని బాపురం సర్పంచ్ శిల్పారెడ్డి, వైసీపీ నాయకులు గురునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మండలంలోని బాపురం గ్రామంలోని దళిత కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులతో గ్రావెల్ రోడ్డు వేయించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆశీస్సులతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుస్తామన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ ఉంటామన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఊపిరి ఉన్నంతవరకు ప్రజలకు సేవ చేస్తామన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు అయ్యప్పరెడ్డి, శ్రీనివాసరెడ్డి, దేవరెడ్డి, రాఘవరెడ్డి, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## గాజులదిన్నే ప్రాజెక్టులో 3 టిఎంసీల నీటి నిల్వను మరచిన అధికారులు

– హంద్రీ నీవా నీటి మళ్లింపు చేయకపోతే ఎలా ..?
– కోడుమూరు వైసీపీ జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి



**కోడుమూరు,నవంబర్ 10, ప్రభాతవార్త :** ప్రతి ఏటా హంద్రీ నీవా నుంచి 3 టిఎంసీల నీటిని మళ్లించుకొని గాజులదిన్నే ప్రాజెక్టులో నిల్వ చేయాలని గత వైసీపీ ప్రభుత్వం జీవోను తీసుకొచ్చిందని, అయితే ఈ జీవోను అమలు పర్చడంలో స్థానిక నీటి పారుదల అధికారులు ఘోరంగా విఫలమయ్యారని కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి ఆరోపించారు. వచ్చే నెల నుంచి గాజులదిన్నే ప్రాజెక్టు పరిధిలోని కుడి ఎడమ కాల్వల కింద ఉన్న ఆయకట్టుకు సాగు నీరు అందించాల్సి ఉండగా ప్రస్తుతం డ్యాంలో 1.5 టిఎంసిల నీటి సామార్థ్యమే ఉందని, ఈ నీటితో ఏ మేరకు సాగు,తాగు నీటిని అందిస్తారని ప్రశ్నించారు. ప్రతి రోజు హంద్రి నది నుంచి జీడీపీ డ్యాంలోకి మళ్లించాల్సిన నీరు రాకపోతే అధికారులు ఏమిచేస్తున్నారని మండిపడ్డారు. నీటి విడుదలపై నీటి పారుదల అధికారులు అవలంభిస్తున్న నిర్లక్ష్యవైఖరి మూలంగా నేడు జీడీపీ డ్యాంలో జీవో ప్రకారం రావాల్సిన నీటి వాటాను రాబట్టలేక పోతున్నారన్నారు. అధికారుల అలసత్వం వల్ల గాజులదిన్నే ప్రాజెక్టులో జీవో ప్రకారం హంద్రీ నీవా నీటి నుంచి నిల్వ చేయాల్సిన 3 టిఎంసీల నీటిని నిల్వ చేయలేక పోయారన్నారు. అధికారుల వైఖరి మూలంగా ఈ ప్రాంతంలో సాగు,తాగు నీటి సమస్యలు తీవ్రతరం కానున్నాయన్నారు.ఈ ఏడాది ఎడతెరపి లేకుండా జోరుగా వానలు కురిసినా కూడా డ్యాంలో అనుకున్నంత మేరకు నీరు చేరలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాజెక్టులు జలకలతో కలకల్లాడుతుంటే గాజులదిన్నే ప్రాజెక్టులో మాత్రం నీటి నిల్వలేక వెలవెలబోవడం సిగ్గుచేటనాన్నరు. అంతే గాక హంద్రీ నీవా కాల్వలకు భారీగా నీటి విడుదల చేస్తున్న ఆ నీరు జీడీపీ డ్యాంలోకి మాత్రం రావడం లేదన్నారు. దీంతో ప్రస్తుతం డ్యాంలో కేవలం 375 అడుగుల నీటి సామార్థ్యం ఉందని ఈ నీటితో రబీ సీజన్‌లో జీడీపీ ఆయకట్టు పరిధిలోని కుడి ఎడమ కాల్వల కింద ఉన్న ఆయకట్టుతో పాటు వచ్చే వేసవిలో నదీ తీర ప్రాంతాలకు తాగు నీటి అందించాల్సిన పరిస్థితులు కూడా ఉన్నాయన్నారు. ఈ విషయంపై స్థానిక నీటి పారుదల అధికారులను సంప్రదిం చాలంటే కూడా వారు ఇక్కడ అందుబాటులో ఉండడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హ ంద్రీ నీవా నుంచి రావాల్సిన నీటి వాటాను రాబట్టేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజలపై అధికబారాలు - సిపిఎం

**పగిడ్యాల, నవంబరు 10,ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీ సూపర్ సిక్స్ అమలు చేయడం చేతకాకా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఐదు నెలలలో ప్రజలపై పెద్ద ఎత్తున బారాలను వేస్తుందనీ సిపిఎం మండల కన్వీనర్ పి.పక్కీర్‌సాహెబ్ విమర్శించారు. అధివారం మండల కేంద్రమైన పగిడ్యాల బస్టాండు అవరణంలో 14న తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా గోడపత్రికను అవిష్కరించారు. ఈ సందర్భగా మండల కన్వీనర్ పి.పక్కీర్‌సాహెబ్ మండల కమిటీ సభ్యురాలు గంధం ఉశేనమ్మ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలమోసపూరిత విధానాలను వ్యతిరేకించాలన్నారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక ఒకే నాయకుడు ఉండాలనీ ఉద్దేశ్యంతో జమిలి ఎన్నికలు తీసుకురావాలనీ సూస్తున్నారనీ ఇది ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కేయడమేననీ విమర్శించారు. వోక్స్‌బోర్డు భూముల సమస్యలపై వివాదం చేస్తూ కార్పోరేట్ కంపెనీలకు అప ్పజెప్పాలనే విధానం అవలంబిస్తున్నారనీ అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీలలో ఒకటి మాత్రం అమలుచేసి మిగతా వాటిగురించి మాట్లాడటంలేదనీ విమర్శించారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమనీ హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇపుడు ట్రూ అప్ చార్జీల పేరుతో రూ.18వేల కోట్లరూపాయలు ప్రజలపై భారంవేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు త్యాగరాజు, మధులత, మద్దమ్మ, ప్రజాసంఘాల నాయకులు దొంతుల వెంకటేశ్వర్లు గఫూర్ మియ్యా, కటిక నర్సోజి, నాగన్న, శ్రీనివాసులు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అ'పూర్వ' కలయిక

:- 32ఏళ్ల తర్వాత ఒకచోట కలిసిన మిత్రులు :- పాఠశాలకు ప్రింటింగ్ జిరాక్స్ బహుకరణ



**తుగ్గలి,నవంబరు 10,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ హైస్కూల్‌లో 1988-93బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఉల్లాసంగా,ఉత్సాహంగా గడిపారు. 32ఏళ్ల తర్వాత ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకే చోటుకు చేరుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని ఆలింగమాణం చేసుకుని నిక్‌నేమ్ లతో పిలుచుకున్నారు. తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ యోగక్షేమాలను ఒకరినొకరు పంచుకున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత అలనాటి గురువులు గణిత బోధకుడు గోపాల్ శర్మ,పాఠశాల లైబ్రేరియన్ బోధకుడు రాముడుతో పాటు ప్రస్తుత ఆ పాఠశాల హెడ్మాస్టర్ నరేంద్ర ప్రసాద్ సమక్షంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా పూర్వ విద్యార్థులు సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమంతో జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. అలనాటి గురువులకు శాలువాలు,పూలమాలతో ఘనంగా సన్మానించి సత్కరించి,మొమెంటోలను అందచేశారు. ఆనాటి మిత్రులు 9మంది మరణించడంతో తమ మిత్రులను తలుచుకుంటూ మౌనం పాటించి అశ్రునివాళి అర్పించారు. తాము చదివిన పాఠశాలకు ఏదోవిధంగా సహాయం చేయాలనే దృఢసంకల్పంతో పాఠశాలకు గుర్తుగా పూర్వ విద్యార్థులు ప్రింటింగ్ జిరాక్స్ మిషన్ బహుకరించారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు మాట్లాడుతూ చిన్ననాడు చదివి విడిపోయిన పూర్వ విద్యార్థులను కలిసేందుకు ఆహ్వానించి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన మిత్రులకు శుభాకాంక్షలు మరియు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి,పెండేకల్లు ఆర్ఎస్,ముక్కెళ్ల, మారెళ్ల,రాంకొండ, తుగ్గలి, చనగొండ్ల,బొందిమడుగుల,నల్లగుండ్ల,ఇందిరాంపల్లి గ్రామాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌడ స్మశాన వాటిక ప్రహారీ గోడ, ముఖద్వారం ధ్వంసం

**నందికొట్కూరు,నవంబర్ 10,ప్రభాతవార్త:** పట్టణ సమీపంలో ఉన్న గౌడ స్మశాన వాటిక ప్రహారీ గోడను, ముఖద్వారాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఆదివారం ఈ విషయం తెలిసిన వెంటనే జై గౌడ సేన ఏపి ప్రధాన కార్యదర్శి జవ్వాజీ చంద్రశేఖర్‌గౌడ, జిల్లా అధ్యక్షుడు పి.ఎల్లగౌడ, కర్నూలు జిల్లా అధ్యక్షుడు సూర్యనారాయణగౌడ స్మశాన వాటికను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతు సర్వేవ నెంబర్ 487/ఏ నందు 1.80 ఎకరాలలో గౌడ స్మశాన వాటిక 40 ఏళ్ళుగా వాడుతున్నారని, కానీ కొంత రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తు స్మశాన వాటికలను సైతం కబ్జా చేస్తున్నారని ఇలాంటి వారిపై అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లుగా వారు తెలిపారు.

## ప్రాపంచిక విషయ ధ్యాసలని విడిచి దైవధ్యాసలోనే గర్భగుడి వరకు ఉండాలి

**కర్నూలు విద్య, నవంబర్ 10, ప్రభాతవార్త:** గుడిలోకి ప్రవేశించిన వారు ధ్వజస్థంభ దీపం వద్దకు వచ్చాక ప్రాపంచిక విషయ ధ్యాసలని విడిచి దైవధ్యాసలోనే గర్భగుడి వరకు ఉండాలని అర్థం. కార్తీకపౌర్ణమిలను పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రభోధానంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో త్రైత సిద్దాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కల్లూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మండలంలోని దూపాడు గ్రామంలో ఆదివారం త్రైత సిద్దాంత భగవద్గీత మరియు అనుబంధ అధ్యాత్మిక గ్రంధముల పరిచయ ప్రచార కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్తీక పౌర్ణమి రోజు దేవాలయాల్లో ధ్వజస్థంభంపైన దీపం వెలిగిస్తారు. ఇలా వెలిగించడం వల్ల దేవాలయంలో ధ్వజస్థంభం నుండి దేవుని రాజ్యం ప్రారంభమయి గర్భగుడిలోని భగవంతుని వరకు దైవరాజ్యమే ఉంటుందన్న విషయాన్ని తెలియజేస్తుందని వివరించారు. కార్తీకమాసం డిసెంబరు 1వ తేది వరకు ఉంటుందని అందరు దీపారాధన చేయాలని యోగా సాధన చేయడానికి గుర్తుగా దీపం వెలిగించాలని తెలిపారు. త్రైత సిద్దాంతం ప్రబోధసేవా సమితి, ఇందూ జ్ఞానవేదిక కల్లూరు కమిటీ అధ్యక్షుడు సభ్యులు పురుశోత్తమ్, ఓబులేసు, ఈశ్వరయ్య, లత, సునీత, మౌనిక మహేశ్వరి, సురేఖలు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం సభను విజయవంతం చేద్దాం

**నందికొట్కూరు,నవంబర్ 10,ప్రభాతవార్త:** 2025 జనవరి 5వ తేదీన విజయవాడలో జరగబోయే హైందవ శంఖారావ సభను జయప్రదం చేయాలని కోరుతు ఆదివారం అలువాల సత్రం నందు సన్నాహాల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హిందూ పరిషత్ రాంప్రసాద్,భజరంగదళ్ కమ్మయ్య హాజరయ్యారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ళు పూర్తి అయిన హిందువులకు మాత్రం తమ దేవాలయాలను తాము నిర్వహించుకునే స్వతంత్ర నేటికి రాలేదని, హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేసి స్వయంప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థకు అప్పగిస్తూ వెంటనే చట్టసవరణ చేయాలని విశ్వహిందూ పరిషత్ ఒక జాతీయోద్యమానికి శ్రీకారం చుట్టిందని వారు తెలిపారు. దేవాలయాన్నింటిలో పూజా ప్రసాద కైంకర్య సేవలన్ని అత్యంత భక్తిశ్రద్దలతో నాణ్యతతో నిర్వహించేలా చూడాలి, దీని ఉల్లంఘనలకు పాల్పడితే దోషులను కఠినంగా శిక్షించాలి, దేవాలయ ట్రస్ట్‌బోర్డులలో రాజకీయపార్టీలతో ప్రమేయంలేని హిందూ దైవ భక్తులు మాత్రమే ఉండాలి. దేవాలయాల నిర్వహణపై ధర్మాచార్యులు తయారు చేసిన నమూనా విధివిధానాలను అమలు చేయాలి, దేవాలయాల ఆదాయాన్ని కేవలం ధర్మప్రచారానికి మరియు సేవలకు మాత్రమే వినియోగించాలి,ప్రభుత్వ ప్రజాపాలనా కార్యాలకు వినియోగించరాదని వారు తెలిపారు. కావున హిందూ దేవాలయాల పరిరక్షణ కొరకు 2025 జనవరి 5వ తేదీన విజయవాడలో జరిగే హైందవ శంఖారావం భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అలువాల బాలయ్య,భజరంగదళ్, విశ్వహిందూ పరిషత్, ఏబీవీపి, బిజెవైయం, హిందూ సంఘాల నాయకులు పాల్నొన్నారు.

## స్థానిక సమస్యలు ఉంటే ఆర్జీ ఇవ్వండి

**కర్నూలు మున్సిపల్, నవంబర్ 10, ప్రభాతవార్త:** నగరంలోని ఎక్కడైనా కాలనీల్లో ఏవైనా స్థానిక సమస యలు ఉంటే ఆర్జీ ఇవ్వాలని నగర పాలక సంస్థ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు అన్నారు. సోమవారం ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సంగమేశ్వరంలో భక్తుల సందడి

**కొత్తపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త:** మండలంలోని సప్తనదుల సంగమేశ్వరం ఆదివారం భక్తుల సందడి నెలకొంది. భక్తులు సప్తనదుల్లో స్నానాలు చేసి స్వామివార్లను దర్శించుకుని కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. తెలంగాణ సెక్రెటరియట్‌లో పనిచేస్తున్న ఐఎఎస్ అధికారి భారతి సంగమేశ్వరంను దర్శించుకున్నట్లు ఆలయ పురోహితులు తెలకపల్లి రఘురామశర్మ తెలిపారు.

## హైందవ శంఖారావం సభను విజయవంతం చేయండి

**వెలుగోడు, నవంబర్ 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరియు దేశవ్యాప్తంగా హిందూ దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి ధార్మిక సంస్థలకు అప్పగించాలన్న ప్రధాన డిమాండ్‌తో జనవరి 5న విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడలో లక్షలాది మందితో బారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు ఈసభకు వెలుగోడు ఖండంలోని అన్ని గ్రామాల నుండి వందలాది మంది స్వచ్చుందంగా పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం కర్నూలు విభాగ్ బౌద్ధిక్ ప్రముఖ్ శ్రీ మన్నవ వేణుగోపాల్ కోరారు. వెలుగోడు ఖండ స్థాయి కార్యకర్తలతో హైందవ శంఖారావం బహిరంగ సభకు సంబంధించిన సన్నాహక సమావేశంలో ముఖ్య అతిగా పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా హిందూ దేవాలయాలపై హిందువుల విశ్వాసాలపై దాడులు జరుపుతూ అపవిత్రం చేస్తున్నారని అటువంటి వారి పట్ల ప్రభుత్వాలు కఠినంగా వ్యవహారించాలని, హిందువుల మనోభావాలు కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెలుగోడు ఖండ కన్వీనర్ మధుసూదన్‌రావు, సహ కన్వీనర్ పురుశోత్తమ్ గౌడ్, మీడియా ప్రముఖ్ నాగేశ్వర్‌రావు, సోషల్ మీడియా ప్రముఖ్ నాగమల్లయ్య, శ్రీనివాసరెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు లింగస్వామి, శ్రీరాములు, ఎబివిపి నాయకులు వీరబ్రహ్మం, అపస్ నాయకులు కృష్ణార్జునరెడ్డి, నాగ సుబ్బ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబిసి కాలువకు సాగునీరు విడుదల

:- రైతుల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తాం
:- చిప్పగిరి వైసిపి మండల కన్వీనర్ జూటూరు మారయ్య

**చిప్పగిరి,నవంబరు 10,ప్రభాతవార్త**

ఆలూరు బ్రాంచ్ కెనాల్‌కు సాగునీరు నిలిపి వేయడంతో స్పందించిన వైసిపి మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య ఆదివారం ఆలూరు ఆయకట్టు రైతులతో కలిసి హంద్రీనీవా తూము వద్ద జెసిబితో తీయించి రైతులకు సాగు,తాగునీటిని విడుదల చేయించారు. ఈ సందర్బంగా వైసిపి మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం అహర్నిషలు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ఆధ్వర్యంలో రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలో జరగబోయే సాగునీటి ఎన్నికల్లో రైతులు వైసిపి పోటీ అభ్యర్థికి మద్దతు తెలిపి గెలిపిస్తారని కూడా ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు అధైర్య పడవద్దు అని రైతుల కోసం దేనికైనా సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో దేగులపాడు సర్పంచ్ నీలకంఠ,ఏరూరు సైనాపతి,లింగన్న,చిప్పగిరి,బెల్డోన,నగరడోన మల్లికార్జునపల్లి తదితర గ్రామాల రైతులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 24న వాల్మీకి బోయ కార్తీక మాస వనభోజనం

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 10, ప్రభాతవార్త:** నగరంలోని బళ్లారి రోడ్డు నందు సెయింట్ క్లారిటి స్కూల్ సమీపానగల వెంకట్ నాయుడు ఫంక్షన్ హాల్‌లో కార్తీకమాస వాల్మీకి బోయన వనభోజన మహోత్సవాన్ని వాల్మీకి వనభోజన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సంఘ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం వాల్మీకి సంఘ నాయకులు కార్యకర్త సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో వాల్మీకి బోయ వనభోజనం నిర్వహిస్తున్నామన్నారు. నగరంలో ఉన్న వాల్మీకి బోయ అందరు సకుటుంబ సమేతంగా విచ్చేసి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు తలారి కృష్ణ నాయుడు, బేతం కృష్ణుడు, మహర్షి రమణ, మండ్ల శేఖర్, విష్ణు, లక్ష్మణ్, కృష్ణయ్య, వినోద్ కుమార్, శేషు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన తహశీల్దార్

**కల్లుదేవకుంట(మంత్రాలయం),నవంబర్ 10,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో ఉన్న పోలింగ్ బూత్‌లను మండల తహశీల్దార్ సల్కాపురం రవి ఆదివారం తనిఖీ చేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు రెండురోజుల పాటు ఓటరు నమోదుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ రెండురోజుల్లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి.అందులో తప్పులు ఏవైనా ఉన్నాయా అని బిఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు.బిఎల్ఓలు తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు.లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విఆర్ఓ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## రజక కార్పొరేషన్ చైర్మన్‌గా సావిత్రమ్మను ప్రకటించడం పట్ల హర్షం

**ఆదోని,నవంబరు 10,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ చైర్మన్‌గా సావిత్రమ్మను ప్రకటించడం పట్ల జడ్‌పి హైస్కూల్ చైర్మన్ రమేష్ మధురై,నాగరాజు,కాసీం,సి రమేష్‌లు హర్షం వ్యక్తం చేశారు. రజకుల కోసం అహర్నిషలు కష్టపడి పనిచేసిన సి నాగరాజు సతీమణి సావిత్రమ్మను ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రకటించినందుకు మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్,బిజెపి అధ్యక్షులు పురందేశ్వరిలకు మరియు రాష్ట్ర మంత్రులు,ఎంపిలు,ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎన్‌డిఏ కూటమిలో ఉన్నటువంటి ప్రతిఒక్క నాయకునికి,కార్యకర్తలకు మీ అందరి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం రజక కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన సావిత్రమ్మను శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## ఎన్‌డిఏ ప్రభుత్వం పథకాలు అమలు చేయాలి

**ఆదోని,నవంబరు 10,ప్రభాతవార్త**

రాష్ట్రంలో గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్‌సిక్స్ పథకాలు వెంటనే అమలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి లింగన్న డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ నిర్వహిస్తున్న ప్రజాపోరులో భాగంగా మండలంలోని పెద్దహరివాణం,సంతెకూడ్లూరు,బలదూర్ గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సూపర్‌సిక్స్ పథకాలు తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,ఫ్రీబస్సు,18ఏళ్ల నిండిన మహిళలకు రూ.1500లు,బిసిలకు 50ఏళ్లకు పెన్షన్ అని చెప్పిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతుంటే ఇది చాలదన్నట్లు రూ.18వేల కోట్ల కరెంటు చార్జీల భారం వేశారన్నారు. మరోపక్క పండించిన పంటకు గిట్టుబాటు ధర రైతులకు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కావున కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 14న రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తుందని అందులో భాగంగా ఈ నెల 14న ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో పెద్దసంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు తిక్కప్ప,లక్ష్మన్న,శాఖ కార్యదర్శిలు అయ్యన్న,పరమేష్,సీనియర్ నాయకులు రామలింగప్ప,రామప్ప,మూకప్ప,ఏలియా,పార్టీ సభ్యులు అబ్బాస్,గర్జప్ప,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు

**మంత్రాలయం,నవంబర్ 10,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో మద్యం విక్రయిస్తే చర్యలుతప్పవని ఎస్ఐ మాల్య పరమేష్ నాయక్ అన్నారు.ఆదివారం సిఐ పుల్లెం రామాంజులు ఆదేశా మేరకు మంత్రాలయంలోని ఓల్డ్‌టౌన్‌కు చెందిన మల్లాకార్జున విక్రయిస్తున్న 41 మద్యంబాటిళ్లను పట్టుకున్నారు.గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంవద్ద విక్రయిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడిచేసిపట్టుకున్నట్లు తెలిపారు.ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో బెల్టుషాపులు నిర్వహించినా,మద్యం విక్రయించినావారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.మంత్రాలయం పుణ్యక్షేత్రం పవిత్రతను అందరూ కాపాడాలని పిలుపునిచ్చారు.కావున ఎవరుకూడా కర్ణాటక మద్యం విక్రయించవద్దని సెలవిచ్చారు.మల్లికార్జునపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించామన్నారు.వీరివెంట పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా హేగ్డే సత్యనారాయణ

**వెలుగోడు, నవంబర్ 10, ప్రభాతవార్త:** వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న హేగ్డే సత్యనారాయణకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ప్రకటించడం జరిగింది. వీరు డిఎస్సీ 1996లో సాంఘీక శాస్త్ర సహోపాధ్యాయులుగా ఎంపిక కాబడి అనంతపురం జిల్లాలో యాడికి మండలం వెంగన్నపల్లి గ్రామంలో అప్పర్ ప్రైమరీ పాఠశాలలో మొదటి సారిగా నియమింపబడి మూడున్నరసంవత్సరాలుగా ఆ పాఠశాల అభివృద్ధికి కృషిచేశారు.2000 సంవత్సరంలో సంతజూటూరు ఉన్నత పాఠశాల యందు ఇంచార్జ్ హెచ్‌ంగా 9 సంవత్సరాలు పనిచేసి అక్కడ పాఠశాల అభివృద్ధికి మరియు విద్యార్థులు ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఎంతగానో కృషిచేశారు. 2009లో నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలో సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయునిగా బదిలీపై చేరి అక్కడ 2017 వరకు పనిచేయడం జరిగింది. అనంతరం ప్యాపిలి మండలం జలదుర్గంకు బదిలీ అయి అక్కడ సాంఘీక శాస్త్ర అభ్యున్నతికి కృషిచేయడం జరిగింది. వీరి బోధన నైపుణ్యాల పట్ల పూర్తి అవగాహన కలిగి వున్న మంచి విషయ నిపుణులు. వీర సర్వీసులో చేరకమందు వివిధ బిఈడి కళాశాలల్లో పనిచేసిన అనుభవం ఉండడం వల్ల పాఠశాల స్థాయిలో వచ్చే అన్ని రకాల సమస్యలను సానుకూలంగా స్పందిస్తు విద్యార్థుల అభివృద్ధికి కృషిచేయడం జరిగింది. జలదుర్గం పాఠశాల నుండి ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొంది జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల అవుకు నందు రెండు సంవత్సరాలు పనిచేసి అమ్మాయిల విద్యాభివృద్ధికి ఎంతగానో కృషిచేశారు. వీరు రాబోయే సంవత్సరం 2025 జూన్‌మాసంలో పదవీ విరమణ చేయబోతున్నారు. వీరికి ఇప్పుడు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం చాల గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. వీరికి ఈఅవార్డు రావడం పట్ల వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది, మరియు ప్రధానోపాధ్యాయులు అందరు సంతోషం వ్యక్తం చేశారు.

## చిన్నారుల జలుబుపై నిర్లక్ష్యంచేయవద్దు

– డా.హెచ్ ఎ నవీద్



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 10, ప్రభాతవార్త:** పసిపిల్లల నుండి చిన్నారుల వరకు వారికి వచ్చిన జబ్బులపై, ఇతర సమస్యలపై నిర్లక్ష్యం చేయకూడదు వారికి సకాలంలో టీకాలు (వ్యాక్సిన్లు) వేయించడం ద్వారా కావాల్సిన వ్యాధి నిరోధక శక్తిని పొందగలుగుతారు. చిన్నపిల్లల్లో టీకాలు చాల కీలకమైన పాత్ర వహిస్తాయి. రోగ నిరోధకశక్తి పెంచడానికి ఈటీకాలు చాల ఉపయోగపడతాయి. స్థానికంగా ప్రజల్లో అవగాహన లేకపోవడం వల్ల ఈ టీకాలు మీద ప్రజల్లో అనేక అపోహాలు ఉన్నాయి. టీకాలు వేయడం ద్వారా చిన్నపిల్లలు బలహీనపడుతారు, వ్యాధులు వ్యాప్తి చెందుతాయనే అనుమానాలు ఉన్నాయి. టీకాలు వేయడం దా ్వరా చిన్నపిల్లలు ఆరోగ్యంగా ఉంటారు. ఇతర వ్యాధుల వ్యాప్తి చెందకుండా ఉంటాయి. ప్రజల్లో ఈ టీకాల గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం నవంబర్ 10వ తేదిన వరల్డ్ ఇమ్యునైజేషన్ డేని నిర్వహిస్తారు. ఈటీకాలు రోగ నిరోధక శక్తిని పెంచడం ద్వారా వ్యాధుల వ్యాప్తిని అరికట్టడంలో సహాయపడతాయి. పిల్లలందరికి వ్యాక్సిన్లు వేయడం మనం వ్యాక్సిన్ తీసుకున్నప్పుడు అది మనల్నిమాత్రమే కాకుండా మన చుట్టు ఉన్న వ్యక్తులను కూడ రక్షిస్తుంది. ఈటీకాల సహాయంతో అనేక ప్రాణాంతక అంటువ్యాధుల ప్రాబల్యాన్ని స్మాల్ పాక్స్‌ను తగ్గించగలిగాం. అంతేకాకుండా ఈప్రపంచం నుండి పోలియోను నిర్మూలించే అంచున ఉన్నాం. టీకాలు వేసుకునేలా ప్రజలను ప్రభుత్వం ప్రొత్సహిస్తుంది.టీకాలు సాధారణ ప్రజలకు ఉపయోగించే ముందు వాటి భద్రత కోసం టీకాలు చాల రకాలుగా పరీక్షించబడతాయి. నొప్పి, జ్వరం వాటి దుష్ప్రభావాలు చాల తక్కువగా ఉంటాయి. ఇవి కొన్ని రోజుల్లో తగ్గుతాయి కానీ టీకాలు ప్రాణాంతక వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తాయి. పోలియో, క్షయ, కోరింత దగ్గు ఇతర అంటువ్యాధుల నుండి రక్షిస్తాయి. పిల్లలకి దగ్గు లేదా జలుబు వుంటే టీకాలు వేయడానికి చింతించకండి పిల్లల మరియు మొత్తం సమాజం మొక్క ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతి బిడ్డకు టీకాలు వేయించండి.

# పాఠశాలకు వెళ్లే అమ్మాయిల వెంటపడుతున్న.. ఆకతాయిలు

: రోడ్లవెంట ఉదయం సాయంత్రం మోటర్‌బైకులపై తిరగడం
: ఎందుకు తిరతున్నారనీ ప్రశ్నించి నందులకు దాడీలు
: పోలీసులకు ఫిర్యాదు చేసిన బీరవోలు గ్రామస్తులు

**పగిడ్యాల, నవంబరు 10, ప్రభాతవార్త**

పగిడ్యాల మండలం సంకిరేణిపల్లె, బీరవోలు గ్రామాలకు చెందిన అమ్మాయిలు పగిడ్యాలలోని ఏపి మోడల్‌స్కూల్‌కు, జెడ్పీపాఠశాలకు ఉదయం వచ్చి విద్యను అభ్యషించి సాయంత్రం తమ గ్రామాలకు వెళ్తుంటారు. అయితే పగిడ్యాల గ్రామానికి చెందిన 6 మంది ఆకతాయిలు ఉదయం సాయంత్రం మోటర్‌బైకులపై విపరీతమైన స్పీడుతో వెళ్తున్నారు. దీంతో అమ్మాయిలు వారి తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. పాఠశాలలు ప్రారంభము నుండి ఇలా వీరి ఆగడాలకు అదుపులేకుండా పోయిందనీ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజుల ఇలా వస్తున్న వీరి పోకడలను అధివారం విపరీతమైన మోటర్‌బైకుల స్పీడుతో సైలెన్సర్లు మోతలకు తట్టుకోలేక బీరవోలు గ్రామానికి చెందిన స్వాములు ఎందుకు బాబు ఇలా స్పీడుగా వెళ్తున్నారు. ఇలా మీరు తిరగడంవల్ల ప్రమాదాలు జరుగుతే ఇబ్బందికదా .. పాఠశాలలు ప్రారంభము నుండి ఇలా తిరుగుతున్నారునీ ఆకతాయిలను ప్రశ్నించారు. మీరు ఎవరు మమ్మలను ప్రశ్నించడానికి అని స్వాములును ముగ్గురు కలిసి తోశారు. దీంతో కిందపడటంతో మరో ముగ్గురు కలసి కొట్టారు. ఇది చూసిన గ్రామంలోని యువకులు నివారించేందుకు వెళ్లడంతో అక్కడి నుండి ఫరారు కావడంతో ఒక్కడు మాత్రం వారికి చిక్కడంతో ఆయువకుడిని పట్టుకుని కమ్యూనిటీ హాల్‌వద్ద ఉంచారు. సమాచారం తెలియడంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. కమ్యూటినీ హాలుకు చేరుకున్నారు. జరిగిన సంఘటన గురించి ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్‌కు గ్రామ పెద్దలు ఫోన్‌చేసి సమాచారం ఇచ్చారు. తక్షణాల్లో సీనియర్ పోలీస్ కానిస్టేబుల్ జయరాముడు, శివకానిస్టేబుల్ ద్విచక్రవాహనాల్లో బీరవోలు కమ్యునిటీ హాలుకు చేరుకుంటుండగా వారిని చూసి పరుగులు తీస్తుండగా వెంటపడి పట్టుకుని పోలీస్:స్టేషన్‌కు తరలించారు. అకతాయిల ఆగడాలను అరికట్టేందుకు ఉదయం సాయంత్రం నిఘావేశారు. అయితే అదివారం పోలీస్‌వారు లేరనీ ఆకతాయిలు విజృంబించారు. పోలీస్‌లు దృష్టిసారిస్తే తప్పుచేసినవారు తప్పించుకోలేరన్నది సత్యం. ఎట్టకేలకు పోలీసులకు ఆకతాయిలు దొరికిపోయారు. బీరవోలు గ్రామానికి చెందిన 30మంది స్టేషన్‌కు వెళ్లి పాఠశాల ప్రారంభము నుండి పగిడ్యాల నుండి 6మంది మోటర్‌బైకులపై పాఠశాలకు బయలు దేరే అమ్మాయిలకు ఎదురురగా వెళ్లడం సాయంత్రం బీరవోలు, సంకిరేణిపల్లెకు వెళ్తున్న నేపథ్యంలో వారి వెంట బైకులపై విపరీతమైన స్పీడుతోపాటు సైలెన్సర్లు ధ్వని వచ్చేవిధంగా పోవడంతో అమ్మాయిల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఎందుకు ఇలా మీరు తిరుతున్నారన్న పాపానికి ఒక యువకుడిపై దాడీకి పాల్పడం అందకు నివారించేలోపు అక్కడి నుంచి పరారు అయిన సంఘటన ఆదివారం గ్రామస్తులను కదిపి వేసింది. కావున అమ్మాయిల వెంటపడే ఆకతాయిల ఆగడాలను అరికట్టాలనీ, లేనిచో వీరి ఆగడాలకు అదుపు ఉండదనీ అమ్మాయిల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని వారిపై తగిన చర్యలు తీసుకోవాలనీ బీరవోలు గ్రామస్తులు పోలీసు అధికారులను కోరారు.

# ప్రత్యేక అలంకరణలో.. అయ్యప్పస్వామి

**ఆదోని అర్బన్, నవంబరు 10, ప్రభాతవార్త**

పట్టణంలోని కోర్టు గుడి నందు కార్తీకమాసం సందర్భంగా అయ్యప్ప భక్తులు అయ్యప్ప స్వామి విగ్రహానికి ప్రత్యేక అలంకరణ చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి బిచ్చల మోహన్‌స్వామి మాట్లాడుతూ కార్తీకమాసం పురస్కరించుకుని ప్రతి ఏడాది నవంబరు 5వ తేదీ నుండి జనవరి 14వరకు అయ్యప్ప భక్తులు పెద్దఎత్తున అయ్యప్పస్వామి దీక్షలు చేపడతారన్నారు. అందులో భాగంగా కోర్టు గుడిలోని అయ్యప్పస్వామి విగ్రహానికి ఆదివారం ప్రత్యేక అలంకరణ చేసినట్లు తెలిపారు. అయ్యప్ప స్వామి అలంకార ప్రియుడని అలాంటి స్వామిని ప్రత్యేక అలంకరణ చేసి స్వామి వారిని చూడడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. జనవరి 14వ తేదీన మకరజ్యోతి వరకు ప్రతిరోజు స్వామి వారికి ఉదయం అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, పూజలు, సాయంత్రం భజన, పడిపూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఎవరైనా ఆసక్తి గల అయ్యప్పస్వామి భక్తులు కూడా స్వామి వారికి పూజలు నిర్వహించవచ్చుని పేర్కొన్నారు. ఈ పూజల్లో విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు శివస్వామి, కృష్ణ స్వామి, టైల్స్ శ్రీనివాసులుస్వామి, జయరాం స్వామి, భాస్కర్ స్వామి, రామస్వామి, తబల మోహన్‌స్వామి, ఎ-1 చంద్రమోహన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



## సోమిశెట్టికి వెల్లువలా అభినందనలు



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 10, ప్రభాతవార్తః**

కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా పెద్దలు సోమిశెట్టి వెంకటేశ్వర్లును స్వగృహంలో ఆయనను టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డిపోగు బజారన్న మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. టిడిపి ఎస్సీసెల్ కర్నూలు పార్లమెంటు అధ్యక్షులు ధరూర్ జేమ్స్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర, టిఎన్‌ఎస్‌ఎఫ్ నంద్యాల పార్లమెంటు అధికార ప్రతినిధి జలీల్ బాష, వెంకటేష్, చలపతి పలువురు కలిసి సోమిశెట్టిని అభినందించారు.

## అవినీతి ప్రైవేటు ఆసుపత్రులపై కేసులు ఎందుకు పెట్టరు..

**- ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్**

**ఆదోని, నవంబరు 10, ప్రభాతవార్త**



అవినీతి ప్రైవేటు ఆసుపత్రులపై కేసులు ఎందుకు పెట్టరని ఎంహెచ్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్ ఎమ్మెల్యే పార్థసారథిని ప్రశ్నించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల అవినీతి గురించి గొంతెత్తుతున్న ఎమ్మెల్యే పార్థసారథి వాటిపై కేసులు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ ద్వారా ప్రభుత్వ సొమ్మును అడ్డంగా బొక్కేశాయని ఎమ్మెల్యే ఆరోపిస్తుండడం నిజమైతే ఆయన కచ్చితంగా ఆ ఆసుపత్రులపై కేసు నమోదు చేసి డబ్బు రికవరీ చేసి తన నిజాయితీని నిరూపించుకోవాలని మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి తరుపున సవాల్ విసురుతున్నామన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి ఐదు నెలలైనా అవినీతి పరులను విమర్శించడం, హెచ్చరించడం తప్ప ఒక్క కేసు నమోదు చేయని డాక్టర్ పార్థసారథి ప్రైవేటు ఆసుపత్రులను దారికి తెస్తారని అనుకోవడం అత్యాశ అవుతుందని భావిస్తున్నామన్నారు. తన మిత్రుడు డాక్టర్ రవికిరణ్‌పై వచ్చిన భూకబ్జా అభియోగాలపై ఎలాంటి పెద్ద కేసులు పడకపోవడం వెనుక ఎమ్మెల్యే పాత్ర ఉందనే అనుమానం కలుగుతుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల అవినీతిపై కేసులు నమోదు చేయకపోతే మేమే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

## కాంగ్రెస్ పార్టీ కో - ఆర్డినేటర్‌గా బరుగొడ్ల ఉశేన్ బాష

**ఆళ్లగడ్డ, నవంబర్ 10, ప్రభాతవార్తః**



ఆళ్లగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్‌గా బరుగొడ్ల ఉశేన్‌బాషను ఆదివారం విజయవాడ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల నియమించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా బరుగొడ్ల ఉశేన్ బాష మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత గల పదవిలో నియమించిన కాం గ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల, నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనరసింహా యాదవ్‌లకు సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## ఎంపీ బస్తిపాటిని కలిసిన కురువ కార్పొరేషన్ చైర్మన్

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 10, ప్రభాతవార్తః**



కరువ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన మాన్వి దేవేంద్రప్ప కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును మరా ్యద పూర్వకంగా కలిశారు. నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసిన దేవేంద్రప్ప శాలువ కప్పి సత్కరించారు. ఈసందర ్భంగా తనకు కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడానికి సహకరించిన ఎంపీ బస్తిపాటికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## క్రాస్ రెగ్యులేటర్ నుంచి 13 వేల క్యూసెక్కుల నీటి విడుదల



**పాములపాడు, నవంబర్ 10, ప్రభాతవార్తః**

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ ద్వారా భానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ వద్దకు 13 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. అక్కడి నుండి తెలుగుంగ కాల్వకు 8 వేల క్యూసెక్కులు, జిఎన్‌ఎస్‌ఎస్ కాల్వకు 2 వేల క్యూసెక్కులు, కెసిసి ఎస్కేప్ ఛానల్ కాల్వకు 3 వేల క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నట్లు తెలుగుగంగ ఏఈ దేవేంద్ర ఆదివారం తెలిపారు. ఇదిలా ఉండగా భానకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ కాల్వకు నీటి విడుదలను స్వల్పంగా తగ్గించారు.

# అమలు కాని ముఖ్యమంత్రి అదేశాలు

**- గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్టుషాపులు**

**- నిద్రావస్థలో ఎక్సైజ్ అధికారులు 167కె హైవే పక్కనే మద్యం దుకాణం**





**బండిఆత్మకూరు, నవంబర్ 10, ప్రభాతవార్తః**

రాష్ట్ర ప్రభుత్వం నూతన మద్యం పాలసీ తీసుకువచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఇటవలే టెండర్లు వేశారు. ఈక్రమంలో మద్యం టెండర్లలో ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని ఆశావాహులను టెండర్లలో పాల్గొనకుండా చేశారని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు టెండర్లు దక్కించుకున్న మద్యం దుకాణాదారులు కూడ ఇష్టానుసారంగా బెల్టుషాలు నిర్వహిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూతన మద్యం పాలసీని పటిష్టంగా అమలు చేయాలని కీలక అదేశాలు జారీచేశారు. గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహించినా అధిక ధరలకు విక్రయించినా మద్యం షాపు లైసెన్స్ రద్దుచేస్తామని ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పలు సందర్భాల్లో ప్రెస్‌మీట్ పెటి మరి చెప్పారు. అయితే ముఖ్యమంత్రి అదేశాలను అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో బండిఆత్మకూరు మండలంలోని గ్రామాల్లో 24 గంటలు మద్యం ఏరులైపారుతుంది. ఈనేపథ్యంలో రాష్ట్ర ఇక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రి అదేశాలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళ్లితే బండిఆత్మకూరు మండలంలో ఈర్నపాడు, బండిఆత్మకూరు, సంతజూటూరు గ్రామాల్లో మూడు మద్యం దుకాణాలు ఉన్నాయి. అయితే వీటితో పాటు గ్రామాల్లో కొందరు అక్రమార్కులు గ్రామాల్లో విచ్చల విడిగా బెల్టుషాలు నిర్వహిస్తు అందనకాడికి దండుకుంటు న్నారు. వీరి వెనక పలు గ్రామాల్లో అధికారపార్టీ నాయకులు కూడ ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీరందరు మద్యం దుకాణాదారులతో సిండికేట్‌గా మారి ఒక్కొక్క గ్రామంలో రెండు నుంచి నాలుగైదు షాపులకు తగ్గకుండా అనధికార బెల్టుషాపులు నిర్వహిస్నుట్లు మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మద్యం దుకాణాల్లో ఉంచాల్సిన పలు బ్రాండ్‌లను గుట్టుగా బెల్టుషాపులకు అమ్ముతున్నారు. ఫలితంగా వైన్‌షాపులో దొరకాల్సిన పలు బ్రాండ్‌ల లిక్కర్లు బెల్టుషాపుల్లో దొరుకుతున్నాయి వైన్‌షాపుల నిర్వాహకుల తీరుతో మందుబాబుల జేబులకు చిల్లుపడుతున్నాయి. ప్రతి బెల్టుషాపులో మందు అదనంగా రూ.20 రూ.30లు వసూలు చేస్తున్నారు. వీటిని నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు మాముళ్ళ మత్తులో జోగుతున్నట్లు విమర్శలు లేకపోలేదు. కొందరు షాపు నిర్వహకులు ఎక్సైజ్ అధికారులకు రేటు తేగింది? మిమ్ములను పట్టుకోవడానికి ఏవరు రారని బెల్టుషాపు నిర్వహకులకు హామి ఇచ్చినట్లు తెలిసింది. ఇలా ఉండగా ఇప్పటికే గ్రామాల్లో బెల్టుషాపు నిర్వాహకులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సమాచారం. పోలీస్ అధికారులు గ్రామాల్లో అక్కడక్కడ బెల్టుషాపులు నిర్వహిస్తున్న నిర్వాహకులను పట్టుకొచ్చి కేసు నమోదు చేస్తున్నారు. అంతేకాకుండా మండల కేంద్రం బండిఆత్మకూరు నేషనల్ హైవే 160కే ప్రధాన రహదారి పక్కనే మద్యం దుకాణం ఏర్పాటు చేయడం అందులో బస్టాండ్ ఎంటర్ కావడంతో సాయంత్రం సమయాల్లో విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో నేషనల్ హైవే మద్యం దుకాణాలపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి ఇటు బెల్టు షాపులు, అటు నేషనల్ హైవే పక్కనున్న మద్యం దుకాణాలను అరికట్టాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

## సి.సి.కెమరాలు ఏర్పాటు చేయక పోతే చర్యలు తప్పవు



**నందికొట్కూరు, నవంబర్ 10, ప్రభాతవార్త:**

పట్టణంలోని వ్యాపారస్తులకు వ్యాపార సముదాయాలలో తప్పనిసరిగా సి.సి.కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని 15 రోజుల క్రితం నోటీసుల ద్వారా తెలిపిన ఇంత వరకు ఏర్పాటు చేయలేదని గడువు ముగిసి నందున చర్యలు తప్పవని పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలో పెద్దపెద్ద వ్యాపార సముదాయాలు ఉన్నాయని వాటి భద్రత కోసం మరియు నేర నివారణ చర్యల నిమిత్తం సి.సి.కెమరాలు ఎంతో ఉపయోగ పడుతాయని హెచ్చరించిన స్పంధించడం లేదని కావున ఇచ్చిన గడువు ముగిసి నందున సి.సి.కెమరాలు లేని యజమానులకు ప్రజా భద్రత చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సి.ఐ.తెలిపారు.

# చేయి తడిపితేనే.. డాక్యుమెంట్..!

- డాక్యుమెంట్ కోసం రోజుల తరబడి తిరుగుతున్న రైతులు కొనుగోలుదారులు
- పది ఇరవై రోజులు గడిచినా చేతికిరాని రిటర్న్ డాక్యుమెంట్
- డాక్యుమెంట్లు తిరిగి రావాలంటే రైటర్లకు మామ్ముళ్లు ఇచ్చుకోవాల్సిందే
- పట్టించుకోని జిల్లా అధికారులు



**ఆలూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్‌రిజిస్ట్రార్ నెల కావస్తున్నా డాక్యుమెంట్ రైటర్లను కట్టడిలేకపోతున్నారు. చేయి తడిపితేనేకాని ఆ పని అయ్యేలా కనిపించడంలేదు. ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి అప్పసొప్పా చేసి స్థలాన్ని, పొలాన్ని కొనుగోలుచేసి రిజిస్టర్ చేసుకుంటే ఆ రిజిస్ట్రేషన్ అయిన తరువాత డాక్యుమెంట్లు ఇవ్వడానికి కార్యాలయ సిబ్బంది చుక్కలు చూపిస్తున్నారు.**

**ఆలూరు రూరల్, నవంబర్10, ప్రభాతవార్త:**

కారా ్యలయంలోని సిబ్బంది వారి చేయి తడిపిన వారికి వెంటనే వారి డాకు ్యమెంట్లు చేతిలో పెడుతున్నారు. ముందు రిజిస్ట్రేషన్ అయినవారి డాక్యుమెంట్ పత్రాలు కాకుండా వారి కంటే వెనుక రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి డాక్యుమెంట్ పత్రాలు ఇస్తుండడం పట్ల లబ్ధిదారులు కార్యాలయ సిబ్బందిని ప్రశ్నిస్తే మీరు రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో సర్వర్ సరిగా పనిచేయడంలేదనే సాంకేతిక కారణాలు చెప్పి రిజిస్ట్రేషన్‌దారులను తిప్పుకుంటున్నారు. ఇదే విషయాన్ని సబ్‌రిజిస్ట్రార్ దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. దీంతో కారా ్యలయంలోని సిబ్బంది ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందని రైతులు వాపోతున్నారు. ప్రజలకు సకాలంలో సేవలు అందించాల్సి ఉండగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సిబ్బంది పనితీరు వారి ఇష్టాను సారంగా మారింది. చేయి తడిపిన వారికి ఒకలా తడపనివారికి అందిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ ్యంగా ఈ కార్యాలయంలో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం ఒక ఎత్తయితే డాక్యుమెంట్లు పొందడం మరో ఎత్తు అయింది. ఇక్కడ డాకు ్యమెంట్ రైటర్లదే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో హవా కొనసాగుతుందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఎవరైనా అడంగల్, ఈసీ, 1బీ కాపీలు కావాలని కార్యాలయ సిబ ్బందిని అడిగితే డాక్యుమెంట్ రైటర్లను కలవాలని సదరు వ్యక్తికి కారా ్యలయ సిబ్బంది చెబుతుండడం గమనార్హం. అలాగే రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బ్రోకర్లు విక్రయించిన స్థలాలకు తక్కువ చలానాలు తీయిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నరన్నా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆలూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఈ తంతు పై విచారణ జరిపించి అలాగే డాక్యుమెంట్ రైటర్లు, ఏజెంట్ల పై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రిజిస్ట్రేషన్ అయిన తరువాత నిర్ణీత వ్యవధిలో కొనుగోలుదారులకు డాక్యుమెంట్లు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తు న్నారు. ఈ విషయం పై సబ్‌రిజిస్ట్రార్ మల్లికార్జు నను ప్రభాతవార్త వివరణ కోరగా నేను ఇక్కడికి కొత్తగా వచ్చానని ఏం జరుగుతుందో ఇంతవరకు తెలియదని ముందు ముందు అలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

## ప్రభాతవార్త కథనం ఎఫెక్ట్

**: ప్యాపిలి శంకర్‌దాదాలకు నోటిసుల జారీ**

**: ఐదురోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశాలు**

**ప్యాపిలి నవంబరు11ప్రభాతవార్త:**

ఆర్‌ఎంపిల చేతి మాత్ర వైకుంఠయాత్ర..అర్హతకు మించి వైద్యం చేస్తున్న శంకర్‌దాదాలు.. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆర్‌ఎంపిలు అన్న ప్రభాతవార్త కథనం ప్యాపిలి పట్టణంలో సంచలన సృష్టించింది. ప్రభాతవార్త కథనంపై స్పందించిన వైద్యఆరోగ్యశాఖ అధికారులు ఆర్‌ఎంపిల క్లీనిక్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రోగులకు సెలైన్ బాటిళ్ళు పెట్టడం, ఇంజక్షన్లు వేయడాన్ని గుర్తించారు. అదే విధంగా మెడికల్‌షాపులలో తనిఖీలు చేసి కాలం చెల్లిన మందులను గుర్తించి నోటిసులు జారీ చేస్తామని చెప్పి వెళ్ళారు. ప్యాపిలి పట్టణం, మండలంలోని గ్రామాలలో ఆర్‌ఎంపిల క్లీనిక్‌లను నిర్వహిస్తున్న 30 మందికిపైగా ఆర్‌ఎంపిలకు జిల్లా వైద్యశాఖ అధికారులు నోటిసులను జారీ చేశారని ప్యాపిలి వైద్యాధికారి వాణిశ్రీ తెలిపారు. ఐదు రోజులలో సమాధానం ఇవ్వాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఆర్‌ఎంపిలు సమాధానాలు ఇచ్చిన తరువాత అర్హతకు మించి వైద్యం అందిస్తున్న ఆర్‌ఎంపిలపై చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రజలు ఆర్‌ఎంపిల వద్దకు వెళ్లకుండ వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రికి రావాలని వైద్యాధికారి వాణిశ్రీ కోరారు.



OFFICE OF THE DISTRICT MEDICAL AND HEALTH OFFICER, NANDYAL

Rc.No : - SPL/DEMO/APMCEA Act/NDL/2024. Date:- 05.11.2024

**SHOWCAUSE NOTICE**

Sub :- APMCE – Clinical Establishment Act – Adverse news published in daily news paper VAARTHA under caption " RMP [illegible] " on 26.10.2024 at Peapully town and Mandal, Nandyal District – Show cause Notice issued – Reg.

Ref :- APMCE – Clinical Establishment Act and rules.

*******

It is noticed by the undersigned that Adverse news published in daily news paper VAARTHA under caption " RMP [illegible] " on 26.10.2024 at Peapully town and Mandal, Nandyal District, and during the inspection of the District registering Authority authorised officer, Nandyal District are running RMP clinics is a Private Medical Care Establishment Act without registration clinic under APMCE Act and Rules.

The following lapses are identified by the Distict Registering Authority Authorized officer.

1. Saline bottle was given to the patients

2. Identified expiry drugs in the clinics

Attested K. Vanisree 08/11/24

MEDICAL OFFICER Primary Health Centre PEAPULLY

District Medical and Health officer

Nandyal

05/11/24

# ప్రయాణికులకు త్రాగునీటి కష్టాలు తప్పవా...!

: ప్లాస్టిక్ ట్యాంకు నీటితోనే దాహార్తీ తీర్చుకోవాలి
: కుళాయి ట్యాపుల ద్వారా వచ్చే నీటిపై నిర్లక్ష్యం
: బిల్లులు రాలేదంటూ మధ్యలోనే చేతులెత్తిసిన కాంట్రాక్టర్
: ఆత్మకూరు ఆర్‌టిసి బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలు
: త్వరలోనే సమస్యలు పరిష్కారిస్తాం ఆర్‌టిసి ఇంచార్జీ డిఎం బికే.నాయక్





**ఆత్మకూరు, నవంబర్10, ప్రభాతవార్త:**

నిత్యం రద్దీగా ఉంటూ ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరే వేసే విదంగా అర్‌టిసి రవాణశాఖ ఆధ్వర్యంలో ప్రయాణికులకు అన్ని మౌళిక సదుపాయాలు కల్పించే విదంగా గత ప్రభుత్వంలో రూ.1కోటి20లక్షలతో సీసీరోడ్లు, ఆర్‌టిసి నూతన గదులు ప్రయాణికులకు ప్యాన్లు, మంచినీటి వసతులు కల్పించే విదంగా అభివృద్ధి పనులు కొనసాగించారు. అయితే ప్రభుత్వం మారడంతో నంద్యాల జిల్లా ఆత్మకూరు అర్‌టిసి బస్టాండ్ ఆవారణంలో ప్రయాణికులకు మంచినీటి కష్టాలు తప్పడం లేదు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యమో లేక అధికారులు పట్టించుకోవడం లేదో తెలియదు కానీ ప్రయాణికులకు కుళాయి ట్యాపుల ద్వారా త్రాగునీటిని అందించాలనే ఆశయం నీరుకారిపోయిందని చెప్పవచ్చు. తాత్కాలికంగా ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో ప్లాస్టిక్ ట్యాంకును ఏర్పాటు చేశారు. ఈ ట్యాంకులో ఎప్పుడు నీళ్లు అయిపోతాయో తెలియదు. బోరు ద్వారా కుళాయి ట్యాపులు ఏర్పాటు చేసే ప్రయాణికులకు అన్ని వేళ సమయాలలో త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉంటాయి. వివిద గ్రామాలకు వెళ్లే ప్రయాణికులకు, రాత్రివేళే సమయంలో సుదారా ప్రాంతాల నుంచి వచ్చే భక్తాదులకు నీటి కష్టాలు తప్పడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. మరోవైపు ప్లాసిక్టర్ నివారించండి పర్యావరణంను కాపాడదండి అనే చెబుతున్న అధికారులు ప్రయాణికుల అనారోగ్యాల భారీన పడేందుకు ప్లాస్టిక్ తాత్కాలిక ట్యాంకును ఏర్పాటు చేయడంతో ఈ ట్యాంకు ద్వారనే ప్రయాణికులు నీటిని త్రాగడం జరుగుతుంది. కోట్ల రూపాయాలు నిధులు కేటాయించి ప్రయాణికులకు మౌళిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తాంటే ఆత్మకూరు అర్‌టిసి బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎప్పుడు సమస్యలు ఎదరవుతుండడం విశేషం. ఇప్పటికైన ప్రయాణికులకు పరిశుభ్రంగా ఉండే మంచినీటి వసతులు కల్పించి ట్యాంపుల ద్వారా అందిస్తారా లేక ప్లాస్టిక్ టా ్యంకు ద్వారా నీటి వసతులు కల్పిస్తారా అనే విషయాన్ని వేచి చూద్దాం.

ఈ విషయంపై ఆత్మకూరు ఇంచార్జీ ఆర్‌టిసి డిపో మేనేజర్ బికే.నాయక్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా.. ప్రస్తుతం ఆత్మకూరు డిపో మేనేజర్ పదవి విరమణ కావడంతో ఆర్‌టిసి ఉన్నతాధికారులు అసిస్టేంట్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న బికే.నాయక్‌ను డిపో మేనేజర్‌గా తాత్కాలికంగా విధులు నిర్వహించడం జరుగుతుంది. ఆత్మకూరు ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులకు త్రాగునీటి సమస్యపై తమ దృష్టికి ప్రభాతవార్త తీసుకెళ్లగా కాంట్రాక్టర్ బిల్లులు రాకపోవడంతో కొన్ని పనులు మధ్యంతరంగా నిలచి పోవడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ టా ్యంకు ద్వారా ప్రయాణికులకు నీటి అవసరాలు తీర్చే విదంగా తాత్కాలికంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ సమస్యను ఆర్‌టిసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మంచినీటి సరఫరా చేసే విదంగా ట్యాంపులు ఏర్పాటు చేసి ప్రయాణికులకు అన్ని వేళలో నీటి వసతులు ఏర్పాటు చేస్తామని ఆదివారం ప్రభాతవార్తతో చరవాణి ద్వారా సమాచారం అందించారు.